RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 180 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com
ఆదివారం 30, అక్టోబర్ 2022



వచ్చే ఎన్నికల్లో రాజకీయ అరంగేట్రం 5లో




విండోస్ 7లో ఇక క్రోమ్ పనిచేయదు 5లో

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



## జూటా, జుమ్లా బీజేపీపై..
# టీఆర్ఎస్ ఛార్జ్‌షీట్

- సరైన సమయంలో కెసిఆర్ స్పందిస్తారు
- మొయినాబాద్ ఘటనతో దొంగలెవరో తేలింది
- ఇప్పుడు మాట్లాడి దర్యాప్తును ప్రభావితం చేయలేం
- ప్రమాణాలతో పరిష్కారం అయితే పోలీసులెందుకు..?
- బండి సంజయ్‌తో యాదాద్రి ఆలయం మలినం
- చట్టం తనపని తాను చేసుకుని పోతుంది
- వివిధ అంశాలపై ఛార్జిషీట్ విడుదల
- మీడియా సమావేశంలో మంత్రి కెటిఆర్

**హైదరాబాద్,అక్టోబర్29(ప్రజామంటలు):** మొయినాబాద్ ఫామ్‌హౌస్ ఎమ్మెల్యేల వ్యవహారంపై మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫామ్‌హౌస్ కేసును దర్యాప్తు సంస్థలు చూస్తున్నాయని, దర్యాప్తు సంస్థలను ప్రభావితం చేసేలా మాట్లాడబోమని ప్రకటించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చట్టం తన పని తాను చేసుకుపోతుందని పేర్కొన్నారు. ఈ అంశం కోర్టు పరిధిలో ఉన్నందున స్పందించమని చెప్పారు. సీఎం కేసీఆర్ సరైన సమయంలో స్పందిస్తారని తెలిపారు. ప్రమాణాలతో సమస్యలు పరిష్కారం కావని, చెప్పులు మోసిన చేతులతో ప్రమాణాలు చేయడం తగదని ఆయన హితవుపలికారు. బీజేపీ నేత బండి సంజయ్ ప్రమాణంతో యాదాద్రి ఆలయం మలినమైందని ఎద్దేవాచేశారు. యాదాద్రి ఆలయాన్ని సంప్రోక్షణ చేయాల్సిన అవసరం ఉందని కేటీఆర్ మిగతా... 5లో

## నేడు చండూరులో
# సిఎం కెసిఆర్ సభ

- భారీగా ఏర్పాట్లు చేసిన టిఆర్ఎస్ నేతలు
- కెసిఆర్ సభతో బిజెపికి వణుకు ఖాయం
- దొంగచాటుగా దెబ్బతీయాలని బిజెపి నేతలు కుట్ర
- సిఎం సభతో సత్తా చాటుతామన్న మంత్రి ఎర్రబెల్లి

**చండూరు,అక్టోబర్29(ప్రజామంటలు):** మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో టిఆర్ఎస్ దూకుడు పెంచింది. ఊరూవాడా మంత్రులు, ఎమ్మెల్యలే చుట్టి



వస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం సిఎం కెసిఆర్ బహిరంగ సభకు భారీగా ఏర్పాట్లు చేశారు. భారీగా జనాన్ని తరలించనున్నారు. ఇప్పటికే మంత్రులు జగదీశ్ రెడ్డి, ఎర్రబెల్లి ఇతర మిగతా... 5లో



## ఫామ్‌హౌజ్ కేసులో
# ముగ్గురు అరెస్ట్

- నాంపల్లి ఎసిబి కోర్టులో హాజరు

**హైదరాబాద్,అక్టోబర్29(ప్రజామంటలు):** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలుకు సంబంధించి ప్రలోభాలకు గురి చేసిన కేసులో ముగ్గురిని ఎస్ఓటీ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో నందకుమార్, సింహయాజులు, రామచంద్ర భారతి ఉన్నారు. షేక్‌పేటలోని హిల్‌టాప్ అపార్ట్‌మెంట్‌లో మిగతా... 2లో



## ఎమ్మెల్యేల కొనుగోళ్లలో
# అడ్డంగా దొరికిన బిజెపి

- ఢిల్లీ ఎమ్మెల్యేల కొనుగోళ్లకు కూడా యత్నించారు
- మీడియా సమావేశంలో మండిపడ్డ మనీష్ సిసోడియా

**న్యూఢిల్లీ,అక్టోబర్29(ప్రజామంటలు):** తెలంగాణ ఎమ్మెల్యేలను కొంటూ బిజెపి అడ్డంగా దొరికిపోయిందని ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా అన్నారు. పదవులు, డబ్బులతో ఎమ్మెల్యేలను బిజెపి ప్రలోభాలకు గురిచేస్తుందన్నారు. మీరు మా పార్టీలో చేరితే ఈడీ, సీబీఐలు మీ జోలికి రావంటు మిగతా... 2లో

# కాంగ్రెస్‌లో 'జోడో'ష్



- ఉత్సాహంగా సాగుతున్న రాహుల్ జోడో యాత్ర
- యాత్రలో పాల్గొంటున్న వందలాదిమంది ప్రజలు
- ఆదివాసీలతో కలసి గుస్సాడి నృత్యం చేసిన రాహుల్
- రాహుల్ వెంట యాత్రలో సిఎల్పీ నేత భట్టి
- కలసి నడుస్తున్న కాంగ్రెస్ నేతలు
- మళ్లీ అధికారం తమదే అన్న ధీమాలో నాయకులు

**మహబూబ్‌నగగర్,అక్టోబర్29(ప్రజామంటలు):** రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర తెలంగాణలో నాలుగో రోజు ప్రారంభమైంది. మహబూబ్‌నగర్ జిల్లాలో భారీ జనసందోహం నడుమ.. రాహుల్ శనివారం ఉదయం ధర్మాపూర్ వద్ద భారత్ జోడో యాత్రను ప్రారంభించారు. ఈ యాత్ర ఉత్సాహంగా సాగుతోంది. రాహుల్ వెంట వస్తోన్న కార్యకర్తలు, అభిమానుల సందడితో పాదయాత్ర రూట్ కిక్కిరిసిపోయింది. మహబూబ్‌నగర్ జిల్లాలో రాహుల్‌గాంధీ భారత్ జోడోయాత్రకు మంచి ఆదరణ లభిస్తోంది. శనివారం మహబూబ్‌నగర్ నుంచి జడ్చర్ల వరకు పాదయాత్ర కొనసాగనుంది. 20.3 కిలోమీటర్ల మేర మిగతా... 2లో

## ఫామ్‌హౌజ్ కేసు దర్యాప్తుపై
# హైకోర్టు స్టే



- మునుగోడు ఉపఎన్నిక ముగిసే వరకు నిలిపివేత

**హైదరాబాద్,అక్టోబర్29(ప్రజామంటలు):** ఫాం హౌస్ కేసులో బీజేపీ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు మధ్యంతర మిగతా... 2లో

## ఓటుతో కేసీఆర్ అహంకారాన్ని
# అణచివేయాలి

- దళితులను వంచించిన ఘనుడు కెసిఆర్
- బిజెపి దళిత ఆత్మగౌరవ సభలో తరుణ్ చుగ్



**నల్లగొండ,అక్టోబర్29 (ప్రజా మంటలు):** మునుగోడు ప్రజలు తమ ఓటుతో కేసీఆర్ అహంకారాన్ని అణచివేయాలని బీజేపీ రాష్ట్ర ఇంచార్జ్ తరుణ్ చుగ్ అన్నారు. కేసీఆర్‌కు అహంకారం తలకెక్కిందని మండిపడ్డారు. మునుగోడు ప్రజలు బీజేపీకి ఓటేసి కేసీఆర్ అహంకారాన్ని దించాలని కోరారు. మునుగోడులో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన దళిత ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎనిదేళ్లుగా తెలంగాణలో కేసీఆర్ చేసిందేమీ లేదని తరుణ్ చుగ్ అన్నారు. బంగారు తెలంగాణ అంటూ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. మిగతా... 2లో

## రాజాసింగ్‌పై సస్పెన్షన్
# ఎత్తివేసే యోచన?



- కీలకంగా వ్యవహరించిన బండి సంజయ్

**హైదరాబాద్,అక్టోబర్29(ప్రజామంటలు):** ఎమ్మెల్యే రాజాసింగ్‌పై సస్పెన్షన్ ఎత్తివేసే యోచనలో బీజేపీ అధిష్టానం ఉన్నట్లు తెలుస్తోంది. రాజాసింగ్‌పై సస్పెన్షన్ ఎత్తివేత వెనుక రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కీలకంగా వ్యవహరించారని మిగతా... 2లో



## కుటుంబ పాలనకు
# చరమగీతం పాడాల్సిందే

- మునుగోడుతో తెలంగాణ మలిదశ ఉద్యమం
- కెసిఆర్ కుటుంబ అవినీతిని పారదోలడమే లక్ష్యం
- ఓటర్లను కోరిన బిజెపి నేత రాజగోపాల్ రెడ్డి

**నల్లగొండ,అక్టోబర్29(ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశమంతా కూడా మునుగోడు వైపు చూస్తుందని బీజేపీ నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. 60 ఏళ్ల పోరాటం చేసి, 1200 మంది ప్రాణత్యాగం చేసి తెచ్చిన తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలన మిగతా... 2లో

## ప్రజానాడి






## సిపిఐ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన బోయినపల్లి వినోద్ కుమార్

**హైదరాబాద్ అక్టోబర్ 29 (ప్రజా మంటలు):** మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ సంస్థాన్ నారాయణపురం, నాంపల్లి, మర్రిగూడ మండలాలలో సిపిఐ నాయకులతో కలిసి శనివారం విస్తృతంగా పర్యటించారు. మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు వినోద్ మిగతా... 2లో

## ఆధ్యాత్మిక ముసుగులో
# రాజకీయ వ్యాపారమా?



రాజకీయ అధికారానికి అడ్డదారుల్లో ఈ స్వామీజీలే బలిపశువులా?

స్వామీజీల పేర జరుగుతున్న మోసలకు అంతమే లేదా?

**హైదరాబాద్ అక్టోబర్ 30 (ప్రజా మంటలు):** బారతాదేశంలో గాడ్ మెన్, ఆధ్యాత్మిక గురువులు, స్వామిజీలు, బాబాలు లేదా ఎవరైనా, వారికి పెట్టడానికి ఇష్టపడే పేరు ఏదైనా సరే, తప్పుడు కారణాలతో వార్తల్లోకి వస్తున్నారు. ఆర్థిక మోసం నుండి అత్యాచారం మరియు పూర్తిగా హత్య వరకు, స్వయం ప్రకటిత ఆధ్యాత్మిక గురువులు జాతీయ దృష్టిని మిగతా... 5లో




## ఆసియా,ఆఫ్రికాల్లో
# విస్తరిస్తున్న ఉగ్రవాదం

- కౌంటర్ టెర్రరిజం కోసం గట్టిగా కృషి
- ఐక్యరాజ్యసమితి సమావేశంలో జైశంకర్ వెల్లడి

**న్యూఢిల్లీ,అక్టోబర్29(ప్రజామంటలు):** ఉగ్రవాదం ప్రధానంగా ఆసియా, ఆఫ్రికాలో విస్తరిస్తోందని విదేశాంగ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ శనివారం తెలిపారు. 'ఉగ్రవాదం అన్నది మానవాళికి గొప్ప ముప్పు' అన్నారు. మిగతా... 2లో

# కుటుంబ పాలనకు చరమగీతం పాడాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)
సాగిస్తున్నాడని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక మలి ఉద్యమం మునుగోడులో మొదలు అయిందని, భారతదేశ చరిత్రలో ఇటువంటి ఎన్నిక జరగదు, జరగబోదని తెలిపారు. గట్టుప్పల్ మండలాన్ని తీసుకొచ్చిన ఘనత, కేసీఆర్ ని లెంకలపల్లికి తీసుకొచ్చిన ఘనత తన రాజీనామాది గోపాల్ ఆరోపించారు. తన వెంట ఉండే నాయకుల్ని బెదిరించి మరి తీసుకెళ్తున్నారని విమర్శించారు. కేసీఆర్ పతనం ఈ మునుగోడు గడ్డ నుంచే ప్రారంభమవుతుందన్న ఆయన... తెలంగాణ కోసం పార్లమెంటులో వినిపించిన గొంతు ఇది అని గర్వంగా చెప్పారు. తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంటులో కొట్లాడిన గొంతు ఇది అంటూ స్వరం



అని గొప్పగా చెప్పుకున్నారు. అలాగే అసెంబ్లీలో ప్రశ్నించే ప్రతిపక్షం ఉండాలని 18 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేని ప్రజలు గెలిపించి పంపించారని చెప్పారు. తెలంగాణ జాతిపిత అని చెప్పుకునే కేసీఆర్.. ఆయన్ను ప్రశ్నించే వాడే ఉండొద్దని 12 మంది ఎమ్మెల్యేలు కొన్న దుర్మార్గుడని దుయ్యబట్టారు. దళితులకు మూడెకరాలు, రుణమాఫీ, డబుల్ బెడ్రూం ఇల్లులు, ఉచిత విద్య, ఉచిత వైద్యం, నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పన అని కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చమని అడిగే ప్రతిపక్షం లేకుండా చేశాడని విమర్శించారు. ప్రశ్నించే గొంతు లేకుండా చేసిన కేసీఆర్ ని ఏం చేయాలి అన్న రాజగోపాల్... ప్రజల పక్షాన గొంతు వినిపించాలా వద్దా అని ప్రశ్నించారు. అందుకే మునుగోడు గడ్డమీద దండు పుట్టిందని చెప్పారు. మునుగోడు ప్రజలు ఇచ్చే తీర్పు మీదనే తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు ఉంటదిని అన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యం లేదని రాజగోపాల్ ఆరోపించారు. తన పోరాటం కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గానీ, జగదీష్ రెడ్డి మీద గానీ కాదని.. కుటుంబ పాలన మీద, నియంత మీద, ఒక అవినీతి పాలన మీద అని స్పష్టం చేశారు. మునుగోడులో మీరు ఇచ్చే తీర్పు రేపు తెలంగాణలో మార్పు కాబోతుందని చెప్పారు. ఒక రాజగోపాల్ రెడ్డి అనే వ్యక్తి కోసమో, ఒక పార్టీ కోసమో రాలేదు ఎన్నిక అన్న ఆయన.. తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి, తెలంగాణ ప్రజల రాత మార్చడానికి వచ్చిందని తెలిపారు. మునుగోడు ప్రజలు ఇచ్చే తీర్పు మీదనే ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉందని స్పష్టం చేశారు. ఒక ఎమ్మెల్యే రాజీనామా చేస్తే 86 మంది ఎమ్మెల్యేలు,15 మంది మంత్రులు, 12 మంది ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఒక ముఖ్యమంత్రి వచ్చారు... అవసరమా.. అని రాజగోపాల్ ప్రశ్నించారు. నిజంగా అభివృద్ధి చేసి ఉంటే ఇంతమంది రావాల్సిన అవసరం ఏముంది అని నిలదీశారు. తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంటులో కొట్లాడిన గొంతు ఇది అన్నారు. రాజకీయాలకు విలువలేదని, రాత్రికి రాత్రే నాయకుల్ని డబ్బులు పెట్టి కొనుక్కుంటున్నారని రాజ పెంచారు.

2018లో టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా... తనను నమ్మి గెలిపించారని రాజగోపాల్ అన్నారు. మీ రుణం జన్మజన్మలకు తీర్చుకోలేనిదని చెప్పారు. ఈ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేసి తెలంగాణలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా మునుగోడును తీర్చిదిద్దేవరకు తాను నిద్రపోనని ప్రకటించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలలాగా దొంగ చాటుగా అమ్ముడు పోలేదని, గెలిచిన పార్టీని గౌరవించి ఆ పార్టీ నుంచి రాజీనామా చేసి, మునుగోడులోని రెండు లక్షల మంది ప్రజల సమక్షంలో బీజేపీ కండువా కప్పుకున్నానని స్పష్టం చేశారు. 'నిన్ను నమ్ముకున్న ప్రజలను తలదించుకునే పని చేయొద్దు అని మా అమ్మ చెప్పింది... నువ్వు ధర్మం కోసం న్యాయం కోసం పోరాటం చేసే సందర్భంలో కొట్లాడుతుంటే పదిమంది కుక్కలు మొరుగుతున్న పట్టించుకోకు అని చెప్పింది' అంటూ రాజగోపాల్ రెడ్డి గతంలో తన తల్లి చెప్పిన మాటలను గుర్తుకు తెచ్చుకున్నారు. మునుగోడు ప్రజలు ఇచ్చే తీర్పుతో కేసీఆర్ పని ఖేల్ కతం దుకాణం బంద్ అన్నారు. మన ఆత్మగౌరవాన్ని డబ్బులకు అమ్ముకోవద్దన్న రాజగోపాల్ రెడ్డి... మునుగోడు ప్రజలు ఏం తీర్పిస్తారని ప్రపంచమమతా చూస్తోందని చెప్పారు. ప్రజలు రాజగోపాల్ రెడ్డి వైపు ఉంటారా... అవినీతి సొమ్ముకు అమ్ముడుపోతారా.. అని దేశమంతా చూస్తోందన్నారు. మునుగోడు ప్రజలు ఇచ్చే తీర్పుతో కేసీఆర్ పని ఖేల్ కతం దుకాణం బంద్ అని కామెంట్ చేశారు. ఉద్యోగస్థులు, నిరుద్యోగులు, ఉద్యమకారులు, ప్రతి ఒక్కరూ మునుగోడు వచ్చి ప్రచారం చేస్తున్నారన్న ఆయన.. ఇప్పుడు కేసీఆర్ వెంట ఉన్న ఒక తలసాని శ్రీనివాస్ యాదవ్, ఒక పువ్వాడ అజయ్ కుమార్, ఒక గంగుల కమలాకర్ వీళ్ళా ఉద్యమకారులు అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారులందరినీ అవమానించి బయటికి పంపించారని ఆరోపించారు. ఆగమైన తెలంగాణ రాష్ట్రాన్ని, అప్పుల పాలైన తెలంగాణ రాష్ట్రాన్ని బాగుపరచాలంటే బీజేపీ పార్టీకి ఓటేసి గెలిపించండని అభ్యర్థించారు.

# ఫ్లోరైడ్ వెతలు తీర్చిన సిఎం కెసిఆర్

**మిషన్ భగీరథతో ఇంటింటికి నీరందించాం : ప్రచారంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ వెల్లడి**

**చౌటుప్పల్,అక్టోబర్29:** ఫ్లోరైడ్ రక్కసితో నడుం వంగిన నల్లగొండ వెతలు తీర్చిన నేత సీఎం కేసీఆర్ అని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మునుగోడు నియోజకవర్గాన్ని ఫ్లోరోసిస్ రహిత ప్రాంతంగా తీర్చినందుకు హర్షం వ్యక్తం చేస్తూ చౌటుప్పల్లోని మిషన్ భగీరథ పైలాన్ వద్ద ఫ్లోరోసిస్ బాధితులు నిర్వహించిన కృతజ్ఞత సభకు మంత్రి ఈశ్వర్, దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవారెడ్డి హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మునుగోడు గోడు విన్న నేత కేసీఆర్ అనీ, ఆయన పాలనలో ఫ్లోరోసిస్‌కు కాలం చెల్లిందన్నారు. మునుగోడులో ఇంటింటికీ మిషన్ భగీరథ వచ్చిందని, కేసీఆర్ నాయకత్వమే మునుగోడుకు శ్రీరామ రక్ష అన్నారు. కేసీఆర్ వెంటే మునుగోడు జనమంతా ఉండాలన్నారు. ఫ్లోరోసిస్ పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని మంత్రి బీజేపీ నేతలను నిలదీశారు. దొంగ హామీలు ఇచ్చిన బీజేపీ నేతల అడ్రస్ మునుగోడులో గల్లంతు చేద్దామని పిలుపునిచ్చారు. మర్రిగూడలో 300 పడకల దవాఖాన కట్టిస్తానన్న నడ్డా.. నీ అడ్రస్ ఎక్కడ? అని ప్రశ్నించారు. దొంగ హామీలు ఇచ్చే బీజేపీ దొంగ హామీలను నమ్మొద్దని, ఆ పార్టీ నేతల అవకాశవాద రాజకీయాలు మనుగోడులో చెల్లవన్నారు. మిషన్ భగీరథ బతుకులు బాగు చేసిందని, మళ్లీ బతుకులను బీజేపీకి ఓటువేసి ఆగం చేసుకోవద్దన్నారు. దివాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ఎలోరోసిస్‌తో ఈ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడుతుంటే ఆనాటి పాలకులు పట్టించుకోలేదని ఆరోపించారు. మోసపూరిత హామీలు ఇచ్చి ఫ్లోరోసిస్ బాధితులను మోసం చేసిన బీజేపీ ప్రభుత్వం మునుగోడు ఉప ఎన్నికల్లో ఎలోరోసిస్ బాధితులను మళ్లీ మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, నల్గొండ శ్రీను, రఘు, ఫ్లోరోసిస్ బాధితులు అంశాల స్వామి, అంజి, రాములు, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో 'జోడో'ష్

(మొదటి పేజీ తరువాయి)
రాహుల్ పాదయాత్ర చేయనున్నారు. రాహుల్ వెంట సిఎల్పీ లీడర్ భట్టి విక్రమార్క, పలువురు నేతలు నడుస్తున్నారు. సాయంత్రం పిసిసి చీఫ్



రేవంత్‌రెడ్డి పాదయాత్రలో జాయిన్ కానున్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నాలుగో రోజు.. మహబూబ్ నగర్ నుంచి జడ్చర్ల వరకు సాగనుంది. ఈ సందర్భంగా రాహుల్ పలువురిని కలుస్తూ అందర్నీ ఆకట్టుకుంటున్నారు. ఈ యాత్రలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రాహుల్ గళమెత్తుతున్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుని.. పార్టీ వైఖరిని స్పష్టం చేస్తున్నారు. మొత్తంగా రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ఉల్లాసంగా.. ఉత్సాహంగా కొనసాగుతోంది. పాదయాత్రకు వస్తున్న వందలాది మందితో కలిసి రాహుల్.. తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కొనసాగుతున్న భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ ఆదివాసీలతో కలిసి గుస్సాడీ నృత్యం చేశారు. రాహుల్ తమతో కలిసి నృత్యం చేయడంతో ఆదివాసీ మహిళలు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు. ఈ సందర్భంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ములుగు ఎమ్మెల్యే సీతక్క, పలువురు కాంగ్రెస్ నేతలు కూడా రాహుల్ తో కలిసి స్టెప్పేలు వేశారు. కొమ్ము కోయ కళాకారులతో కలిసి రాహుల్ ఉత్సాహంగా నృత్యం చేస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆదివాసీల కళారూపం గురించి వివరించారు. భారత్ జోడో యాత్రలో కొమ్ముకోయ కళారూపం ఆకట్టుకుంటోంది. ఈ సమయంలో రాహుల్ వారిని చూసి.. కోయ కళాకారులతో కలిసి నృత్యం చేశారు. భారత్ జోడో యాత్ర కల్చరల్ కమిటీ చైర్మన్, సీఎల్పీ నేత, భట్టి విక్రమార్క. ఖమ్మం జిల్లాకు చెందిన ఆదివాసీలతో కొమ్ము కోయ డ్యాన్స్ ఏర్పాటు చేశారు. దీనిని రాహుల్ మహబూబ్ నగర్ పాదయాత్రలో ఆసక్తిగా తిలకించినట్లు భట్టి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కొమ్ము కోయ ప్రదర్శనలో కళాకారులతో కలసి రాహుల్ లయబద్ధంగా అడుగులు వేస్తూ కార్యకర్తలను ఉత్సాహ పరిచారు. రాహుల్ గాంధీ.. విద్యా సంబం ధిత సమస్యలపై వివిధ సంస్థలు, ప్రము ఖులతో భేటీ కానున్నారు. పాలమూరు విద్యా వంతుల వేదిక తరపున ప్రో. హరగోపాల్, రఘువాచారి, ఎం.వి ఫౌండేషన్ తరపున వెంకట్ రెడ్డి లతో పాటు స్వచ్ఛంద సంఘాల నాయకులు నీలిమ, విద్యార్థి నాయకులు తదితరులు రాహుల్ గాంధీతో ఎనుగొండ క్యాంప్ లో భేటీ కానున్నారు. సమగ్ర విద్యా విధానం, ఫీజు రీయంబర్స్‌మెంట్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో సమస్యలు, విద్యార్థులకు కలుషిత ఆహారం, సౌకర్యాల లేమి, యూనివర్సిటీలలో సమస్యలు తదితర అంశాలపై చర్చించనున్నారు. ఇకపోతే ఈ యాత్రంలో సినీ నటి పూనమ్ కౌర్ కూడా పాల్గొని.. రాహుల్ తో ముచ్చటించారు. కాగా.. భారత్ జోడో యాత్రలో రాహుల్ వెంట వస్తోన్న కార్యకర్తలు, అభిమానుల సందడితో పాదయాత్ర రూట్ కిక్కిరిసి పోయింది. పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేసి.. ఎప్పటికప్పుడు ట్రాఫిక్ ను క్లియర్ చేస్తున్నారు. ఈ యాత్రలో రాహుల్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై గళమెత్తుతున్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుని.. పార్టీ వైఖరిని స్పష్టం చేస్తున్నారు.

# ఫామ్‌హౌజ్ కేసులో ముగ్గురు అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)
ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ముగ్గురిని సైబరాబాద్ సీపీ కార్యాలయానికి తరలించారు. అనంతరం వారిని నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్ నిందితులను సైబరాబాద్ ఎస్వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 24 గంటల్లో పోలీసుల విచారణకు హాజరుకావాలంటూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు... నిందితులను నార్సింగ్ ఎస్వోటీ కార్యాలయానికి తరలించారు. మీడియా కంట పడకుండా షేక్‌పేట్ నుంచి నందకుమార్, సింహాయాజి రామచంద్రభారతిని పోలీసులు తరలించారు. ఈ కేసులో పోలీసులు ఎలాంటి విచారణ జరపవద్దు అని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ముగ్గురు నిందితులను పోలీసులు మరోసారి రిమాండ్ తరలించను న్నారు. ఇదిలా ఉండగా.. ఈ కేసులో తెలంగాణ హైకోర్టు ధర్మాసనాలు రెండు వేర్వేరు తీర్పులను వెలువరించాయి. ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి బీజేపీలో చేరితే రూ.కోట్ల నగదు ఇస్తామంటూ ప్రలోభపెట్టడంపై నమోదైన కేసు దర్యాప్తును సిట్ లేదా సీబీఐతో దర్యాప్తు జరిపించాలని కోరుతూ బీజేపీ పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. దీనిపై ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. నవంబర్ 4 వరకు దర్యాప్తుపై హైకోర్టు స్టే విధించింది. అలాగే సైబరాబాద్ పోలీసులు వేసిన మరో పిటిషన్‌లో.. ముగ్గురు నిందితులను రిమాండ్‌కు అనుమతిస్తూ మరో ధర్మాసనం తీర్పును వెలువరించింది.

# ఎమ్మెల్యేల కొనుగోళ్లలో అడ్డంగా దొరికిన బిజెపి

(మొదటి పేజీ తరువాయి)
బీజేపీ చెబుతోందని ఆరోపించారు. ఎమ్మెల్యేలను కొనడానికి వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తుందని సిసోడియా తెలిపారు. అసలు ఇంత డబ్బు బిజెపికీ ఎక్కడి నుంచి వస్తుందని ప్రశ్నించారు. ఢిల్లీలో తమ ప్రభుత్వాన్ని కూడా కూల్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఈ కొనుగోలు వ్యవహారం వెనక అమిత్ షా ఉండటం సిగ్గుచేటని సిసోడియా పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పదవులు, డబ్బులతో ఎమ్మెల్యేలను బీజేపీ ప్రలోభాలకు గురిచేస్తోందని ధ్వజమెత్తారు. తమ పార్టీలో చేరితే ఈడీ, సీబీఐ దాడులు ఉండవంటున్నారని, ఎమ్మెల్యేలను కొనడానికి వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారని మండిపడ్డారు. ఇంత డబ్బు బీజేపీకీ ఎక్కడి నుంచి వస్తోందని ప్రశ్నించారు. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేశారని, ఢిల్లీలో 43 మంది ఎమ్మెల్యేలను కొనేందుకు బీజేపీ ప్రయత్నించిందని తెలిపారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం వెనుక కేంద్రమంత్రి అమిత్ షా ఉండటం సిగ్గుచేటని మనీష్ సిసోడియా దుయ్యబట్టారు. అధికార టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను రూ.400 కోట్లతో కొనుగోలు చేసేందుకు కొందరు చేసిన యత్నాన్ని సైబరాబాద్ పోలీసులు భగ్నం చేసిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యేల కొనుగోలుకు యత్నించిన మధ్యవర్తులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అంతేకాదు.. దాదాపు గంటన్నరపాటు సాగిన బేరసారాలను రహస్యంగా ఆడియో, వీడియో రికార్డింగ్ కూడా చేశారు. వారి నుంచి భారీగా నగదును స్వాధీనం చేసుకున్నట్టు ప్రచారం జరుగుతోందిగానీ.. పోలీసులు ఆ విషయాన్ని నిర్ధారించలేదు. దేశవ్యాప్తంగా తీవ్ర రాజకీయ సంచలనం సృష్టించిన ఈ సంఘటన హైదరాబాద్ నగర శివార్లలోని మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌లోని ఓ ఫామ్‌హౌసలో జరిగింది.

# ఆసియా,ఆఫ్రికాల్లో విస్తరిస్తున్న ఉగ్రవాదం

(మొదటి పేజీ తరువాయి)
న్యూఢిల్లీలో ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి రెండు రోజుల ప్రత్యేక సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ఈ విషయం చెప్పారు. కౌంటర్ టెర్రరిజం కమిటీ(సిటిసి) రెండు రోజుల సమావేశానికి భారత్ అధ్యక్షత వహించింది. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనడం అన్నది భద్రతా మండలి ముఖ్యాంశంగా మారిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. నవీన సాంకేతికత ప్రభుత్వాలకు కొత్త సవాళ్లను కూడా విసురు తున్నాయని ఆయన పేర్కొన్నారు. రాజ్యేతర శక్తులు ఉగ్రవాదంలో క్రియాశీలకంగా ఉన్నాయన్నారు. ఇంటర్నెట్, సోషల్ మీడియా వంటివి ఉగ్రవాదులకు పనిముట్లుగా మారాయని ఆయన విమర్శించారు. ఈ ఏడాది ఉగ్రవాదాన్ని కట్టడి చేసేందుకు యుఎన్ ట్రస్ట్ ఫండ్ ఫర్ కౌంటర్ టెర్రరిజంకు భారత్ స్వచ్ఛందంగా అర మిలియన్ డాలర్లను విరాళంగా ఇస్తున్నట్లు జయశంకర్ ప్రకటించారు. ఉగ్రవాదం ముప్పు పెరుగుతోందని, ఈ జాఢ్యాన్ని నివారించేందుకు రెండు దశాబ్దాల నుంచి ఐక్య రాజ్య సమితి చెప్పుకోదగ్గ కృషి చేస్తున్నప్పటికీ, అది విస్తరిస్తోందన్నారు. ఈ టెక్నాలజీలు ప్రభుత్వాలకు, రెగ్యులేటరీ వ్యవస్థలకు నూతన సవాళ్లను విసురుతున్నాయన్నారు. ఉగ్రవాద నిరోధం లక్ష్యంగా ఆంక్షలను విధిస్తోందన్నారు. ఉగ్రవాదాన్ని ప్రభుత్వ నిధులతో నడిచే వ్యవస్థగా మార్చిన దేశాలను ఎత్తి చూపేందుకు ఈ కృషి దోహదపడుతోందని చెప్పారు. ఇటువంటి కృషి జరుగుతున్నప్పటికీ ఉగ్రవాదం పెరుగుతూనే ఉందన్నారు. ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికా దేశాల్లో ఉగ్రవాదం విస్తరిస్తోందని చెప్పారు. ఐరాస కౌంటర్ టెర్రరిజం ట్రస్ట్‌కు భారత దేశం ఈ ఏడాది 5 లక్షల డాలర్లను అందజేస్తుందని చెప్పారు. ఉగ్రవాదంపై పోరాటంలో సభ్య దేశాల సత్తాను పెంచేందుకు సహాయపడటం కోసం ఈ నిధులను ఇస్తామని తెలిపారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికి భారత దేశ నాయకత్వం అవసరమని,నూతన, అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ పట్ల ప్రధానంగా దృష్టి సారిస్తుందని ఐరాస భద్రతా మండలి కౌంటర్ టెర్రరిజం కమిటీ చీఫ్ డేవిడ్ స్చరియాచెప్పారు. ముఖ్యమైన సమస్యగానూ, ప్రధానంగా దృష్టి సారించవలసిన అంశంగానూ నూతన, అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీని చూస్తుందన్నారు. ఈ కమిటీ సమావేశాల అనంతరం ఓ వార్తా సంస్థతో డేవిడ్ మాట్లాడారు. ఉగ్రవాదం వల్ల సవాళ్ళను ఎదుర్కొంటున్నప్పటికీ, ప్రపంచం మొత్తానికి ఉగ్రవాద సమస్య ఉండకూడదనే లక్ష్యంతో అంతర్జాతీయ పరిష్కారాలపై దృష్టి పెట్టినందుకు భారత్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఇది చాలా అద్భుతమైన విషయమని తెలిపారు. ఈ సమస్యలను ఏ విధంగా ఎదుర్కొనబోతున్నదీ తెలిపే ప్రకటనను ఈ సమావేశాల అనంతరం విడుదల చేస్తామన్నారు. ఉగ్రవాదులు నూతన, అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలను ఉపయోగించుకుంటుండటంపై అత్యున్నత స్థాయిలో ఈ సమావేశాల్లో చర్చించడం చాలా గొప్ప విజయమని చెప్పారు. ఈ సమావేశాలు మొదటి రోజు ముంబైలోనూ, రెండో రోజు ఢిల్లీలోనూ జరిగాయి.

## రాజాసింగ్‌పై సస్పెన్షన్ ఎత్తివేసే యోచన?

(మొదటి పేజీ తరువాయి)
ఆ పార్టీ నేతలు చెబు తున్నారు. రాజాసింగ్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలని హైకమాండ్‌ను బండి సంజయ్ కోరారు. మునుగోడు పోలింగ్‌కు ముందే సస్పెన్షన్ ఎత్తివేసే యోచనలో బీజేపీ ఉన్నట్లు సమాచారం. రాజాసింగ్ ఇచ్చిన వివరణపై బీజేపీ హైకమాండ్ సంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. రాజాసింగ్‌కు అన్ని విధాలుగా మద్దతివ్వాలని అధిష్టానం నిర్ణయం తీసుకుంది. రాజాసింగ్‌కు సంబంధించిన కేసుల విషయంతో పాటు పార్టీకి వ్యవహారాల్లో ఎప్పటికప్పుడు లీగల్ టీమ్స్‌తో బండి సంజయ్ మాట్లాడుతున్నారు. పార్టీ తరపున రాజాసింగ్‌కు ఎమ్మెల్యే రఘునందన్‌రావు మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు న్యాయ సహాయం అందిస్తున్నారు. రాజాసింగ్‌పై సస్పెన్షన్ ఎత్తివేస్తే.. మునుగోడులో బలం పెరుగుతుందని రాష్ట్ర బీజేపీ నేతలు భావిస్తున్నారు. ఆగస్టు 22వ తేదీన సోషల్ మీడియాలో రాజాసింగ్ ఓ వీడియో అప్‌లోడ్ చేశారు. ఈ వీడియోలో మహ్మద్ ప్రవక్తను కించపర్చేలా ఉందని ఎంఐఎంతో పాటు ముస్లింలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే రాజాసింగ్‌పై బీజేపీ అధిష్టానం సస్పెన్షన్ వేటు వేసింది. సెప్టెంబర్ 2లోగా వివరణ ఇవ్వాలని రాజాసింగ్‌ను పార్టీ ఆదేశించింది. ఆగస్టు 22వ తేదీన సోషల్ మీడియాలో రాజాసింగ్ ఓ వీడియో అప్‌లోడ్ చేశారు. ఈ వీడియోలో మహ్మద్ ప్రవక్తను కించపర్చేలా ఉందని ఎంఐఎంతో పాటు ముస్లింలు ఆందోళన వ్యక్తం చేశారు. రాజాసింగ్‌పై పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. దీంతో ఆగస్టు 23న ఆయనను అరెస్ట్ చేశారు. అయితే అదే రోజు ఆయనకు నాంపల్లి కోర్టు బెయిల్ ఇచ్చింది. ఆగస్టు 25న రాజాసింగ్‌పై పీడీయాక్ట్ నమోదు చేసి మళ్లీ అరెస్ట్ చేశారు. ప్రస్తుతం రాజాసింగ్ చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

## సిపిఐ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన బోయినపల్లి వినోద్ కుమార్

(మొదటి పేజీ తరువాయి)
కుమార్ కమ్యూనిస్టు కోటలో సిపిఐ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. సిపిఐ పార్టీకి చెందిన మునుగోడు మాజీ ఎమ్మెల్యే యాదగిరిరావు, సిపిఐ రాష్ట్ర నాయకులు బమ్మగాని ప్రభాకర్, సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి సత్యం, నాంపల్లి మండల కార్యదర్శి రమేష్ లతో కలిసి కమ్యూనిస్టుల ప్రాబల్యం ఉన్న ఈ మూడు మండలాలలో విస్తఅతంగా ప్రచార పర్వంలో పాల్గన్నారు. టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సహోదర్ రెడ్డి, భూదాన్ యజ్ఞ బోర్డ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డిలతోపాటు సిపిఐ నాయకులతో కలిసి వినోద్ కుమార్ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమావేశమై సమాలోచనలు జరిపారు. రాష్ట్ర గీత కార్మికుల సంఘాల నాయకులతో కూడా వినోద్ కుమార్ సమావేశమై టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## ఫామ్‌హౌజ్ కేసు దర్యాప్తుపై హైకోర్టు స్టే

(మొదటి పేజీ తరువాయి)
ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తుపై స్టే విధించింది. నవంబర్ 4వ తేదీ వరకు పోలీసులు ఎలాంటి దర్యాప్తు చేయవద్దని ఆదేశించింది. ఫాం హౌస్ కేసులో ప్రతివాదులుగా ఉన్న 8మందికి కోర్టు నోటీసులు జారీ చేసింది. పోలీసులు 4వ తేదీలోపు కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలుకు సంబంధించి బీజేపీ హైకోర్టును ఆశ్రయించింది. బీజేపీ పార్టీ ప్రతిష్ఠ దెబ్బతినేలా వ్యవహరిస్తున్నారంటూ రిట్ పిటిషన్ దాఖలు చేసింది. మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో తమ పార్టీకి వస్తున్న ఆదరణ చూడలేకనే టీఆర్ఎస్ కుట్ర చేసిందని పిటిషన్‌లో చెప్పింది. ఫాంహౌజ్ కేసును సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో సమగ్రంగా విచారణ జరిపించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరింది. ఈ పిటిషన్‌పై శనివారం విచారణ జరిపిన న్యాయస్థానం బీజేపీ తరపు న్యాయవాది వాదనలతో ఏకీభవించిన న్యాయమూర్తి మునుగోడు ఎన్నిక ముగిసే వరకు పోలీసు దర్యాప్తుపై స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## పారామౌంట్ కాలనీలో కార్డన్ సర్చ్

**వీసా గడువు ముగిసిన ఇద్దరు నైజీరియన్ల అరెస్ట్**

**హైదరాబాద్,అక్టోబర్29:** అసాంఘిక కార్యకలాపాలు జరుగు తున్నాయని వచ్చిన సమాచారం మేరకు నగరంలోని పార మౌంట్ కాలనీని సుమారు నాలుగు వందల మంది వెస్ట్‌జోన్ పోలీసులు చుట్టుముట్టి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. వెస్ట్ జోన్ డీసీపీ జోయల్ డేవిస్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రతి ఇంటిని సోదా చేశారు. వీసా గడువు ముగిసి ఇక్కడే ఉంటున్న ఇద్దరు నైజీరియన్లను అదుపులోకి తీసుకున్నారు. సరైనా ధ్రువ పత్రాలు లేకుండా అక్రమంగా ఉంటున్న వివిధ దేశాలకు చెందిన 41 మందిని గుర్తించి అదుపులోకి తీసుకున్నామ న్నారు. వారిని విచారిస్తున్నామని తెలిపారు. డ్రగ్స్ సంబంధం ఉన్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నామని వీరిలో ఇద్దరు గతంలో డ్రగ్స్ క్రయవిక్రయాలకు పాల్పడినట్టు కేసులు ఉన్నాయని ఆయన వెల్లడించారు. హుక్కా కన్స్యూమ్ చేసే నలు గురిని రెండు వేర్వేరు ప్రాంతాల్లో పట్టుకున్నామని పేర్కొ న్నారు. ఈ సెర్చ్‌లో సరైన పత్రాలు లేని 25 వాహనాలను సీజ్ చేశామని, ఇందులో మూడు కార్లు, ఒక ఆటో, 21 బైకులు ఉన్నాయని వివరించారు. ఈ కాడన్ సెర్చ్‌లో నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంపు పోలీసులు, ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్స్‌ను కూడా ఇన్వాల్వ్ చేశామని డీసీపీ తెలిపారు.

## ఓటుతో కేసీఆర్ అహంకారాన్ని అణచివేయాలి

(మొదటి పేజీ తరువాయి)
దళితబంధు పేరుతో దళితులను కేసీఆర్ మోసం చేశారని..ఎవరికి దళిత బంధు రాలేదన్నారు. బీజేపీ అభ్యర్థి అయిన రాజగోపాల్ రెడ్డిని, టీఆర్ఎస్ అభ్యర్థిని ఓటర్లు పోల్చి చూడాలని కోరారు. ఇద్దరిలో ఎవరి మంచివారో..ఎవరు ప్రజలకు సేవ చేస్తారో...ఎవరు కష్టాల్లో ప్రజలకు అండగా నిలబడ్డారో ఆలోచించాలన్నారు. రాజగోపాల్ రెడ్డి గెలుపు ప్రజల గెలుపన్నారు. రాజగోపాల్ రెడ్డి గెలుపు తెలంగాణ గెలుపు అని తరుణ్ చుగ్ చెప్పారు. సీఎం కేసీఆర్ కు అందరిని వాడుకొని వదిలేయడం కామన్ అని మునుగోడు బీజేపీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఇప్పటికైన ఆయనకు బుద్ధి చెప్పకపోతే నష్టపోతామన్నారు. మునుగోడులో జరిగిన దళితుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడిన రాజగోపాల్.. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామన్న కేసీఆర్ నట్టేట ముంచారన్నారు. అవినీతి సొమ్ముతో గెలవాలనుకునే వాళ్లకు బుద్ధి చెప్పాలన్నారు. మునుగోడు ప్రజలు చరిత్రలో నిలిచిపోయే తీర్పు చెప్పాలన్నారు. మంత్రి కేటీఆర్ కండ్లు నెత్తికెక్కి మాట్లాతున్నారని మండిపడ్డారు. బీసీ బిడ్డ బండి సంజయ్ యాదాద్రి ప్రమాణం చేస్తే గుడిని సంప్రోక్షణ చేయాలనడమేంటన్నారు. ఎనిమిదేళ్ల పాలనలో కేసీఆర్ పేద ప్రజలకు న్యాయం చేయలేదని రాజగోపాల్ అన్నారు. కేసీఆర్ అధికారం, డబ్బును నమ్ముకుని వస్తే.. తాను జనాన్ని నమ్ముకుని వచ్చారని చెప్పారు. అవినీతి సొమ్ముతో టీఆర్ఎస్ పాలన సాగుతోందన్నారు. కేసీఆర్ పాలనలో దళితుల జీవితాలు బతుకులు మారలేదన్నారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తా అని కేసీఆర్ మోసం చేశారన్నారు. దళితులకు మూడెకరాలు ఇస్తా అని ఇయ్యలేదన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్, కేటీఆర్ సహా 12 మంది ఎమ్మెల్యేలు, 16 మంది మంత్రులు డగ్స్ తీసుకుంటారని ఆరోపించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చాక..అందరికి వీరందరికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. టీఆర్ఎస్ అధికారం కోల్పోవడం ఖాయమన్నారు. టీఆర్ఎస్ గద్దె దిగాక..తెలంగాణ మొత్తాన్ని సంప్రోక్షణ చేస్తామన్నారు. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. లక్ష్మీనరసింహస్వామి పేరు ఉచ్ఛరించినందుకు కేసీఆర్, కేటీఆర్ నోరును సంప్రోక్షణ చేయాలన్నారు. బీజేపీ తప్పు చేయలేదు కాబట్టే తాను..యాదగిరిగుట్టకు వెళ్లి తడబట్టలతో ప్రమాణం చేశానని బండి సంజయ్ తెలిపారు. తాను ప్రమాణం చేయడం వల్లే బీజేపీ నిజాయితీ ప్రజలు తెలిసిందన్నారు. కేసీఆర్ తప్పు చేయకుంటే యాదగిరిగుట్టకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఎందుకు తన సవాల్?ను స్వీకరించలేదన్నారు. కేసీఆర్ తప్పు చేశాడు కాబట్టే..గుట్టకు రాలేదన్నారు. నలుగురు ఎమ్మెల్యేలు గత మూడు నాలుగు రోజులుగా ప్రగతి భవన్‌లోనే ఉన్నారని... తప్పుచేయకపోతే వారిని ప్రగతి భవన్‌లో దాచాల్సిన అవసరం ఏముందన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ ద్రోహి అని బండి సంజయ్ మండిపడ్డారు. మునుగోడు ప్రాంత ప్రజల ఇబ్బందికి కారణం కేసీఆరే అని చెప్పారు. కృష్ణా నదిలో తెలంగాణ వాటా 575 టీఎంసీలు ఉంటే..అప్పటి ముఖ్యమంత్రితో కేసీఆర్ కుమ్మక్కై...299 టీఎంసీలకే ఒప్పుకున్నారని ఆరోపించారు. మునుగోడు ప్రాంతాన్ని కేసీఆర్ మోసం చేశారని మండిపడ్డారు. మునుగోడులో టీఆర్ఎస్ డబ్బులతో కాంగ్రెస్ ప్రచారం నిర్వహిస్తోందని బండి సంజయ్ విమర్శించారు. కాంగ్రెస్ ఢిల్లీలో లేదు..గల్లీలో లేదని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీది జోడో యాత్ర కాదని..టీఆర్ఎస్ కాంగ్రెస్ జోడు యాత్ర అని చురకలంటించారు. పోలీసులను అడ్డుపెట్టుకుని బీజేపీని ఆపేందుకు టీఆర్ఎస్ ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. అమిత్ షా సభ సమయంలో, రాజగోపాల్ రెడ్డి నామినేషన్ సమయంలో కావాలనే ట్రాఫిక్?ను సృష్టించారని చెప్పారు. అక్టోబర్ 31న – ఒకే రోజు 9 బహిరంగ సభలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## ఘనంగా నవ్య కళాశాల
# ప్రెషర్స్ డే వేడుకలు

**జగిత్యాల అక్టోబర్ 29 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలోని నవ్య బాలికల జూనియర్ కళాశాల వారు ఆర్ కె ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఫ్రెషర్స్ డే కి



ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీ చైర్మెన్ దావ వసంత, మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి సంప్రదాయ బద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి చదువుల తల్లి సరస్వతి దేవికి పూలమాల వేసి ఘనంగా ప్రారంభించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు కలల వైభవాన్ని విశ్లేషించి చెప్పాలని తద్వారా వారికి కలల పట్ల ఆసక్తి పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో ముందడుగు వెయ్యాలని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా చదువును అపొద్దు అని సూచించారు. అన్నిటికీ తట్టుకొని ప్రతి విద్యార్థి లక్ష్యం వైపు ఆడుగులు వేస్తే విజయం వరిస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీపాద నరేష్, ప్రిన్సిపాల్ ఈశ్వర్, అధ్యాపక బృందం విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.



మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ 9, 10 వార్డులలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తో కలిసి ప్రచారం చేసిన జగిత్యాల నియోజకవర్గ నాయకులు.

## ఓపెన్ హౌస్, సైబర్ క్రైమ్‌పై అవగాహన

**చిగురుమామిడి అక్టోబర్ 29 ( ప్రజామంటలు):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా చిగురుమామిడి పోలీస్ స్టేషన్లో ఎస్సై దాస సుధాకర్ ఓపెన్






హౌస్ నిర్వహించడం జరిగింది. ఈ ఓపెన్ హౌస్ కి చిగురుమామిడి మండల%శీ% బోమనపల్లి లోని విస్డం పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు పోలీస్ స్టేషన్ యొక్క పని తీరును, పోలీస్ స్టేషన్లో నిర్వహించే వీధుల గురించి, పౌరులు పొందాల్సిన సేవల గురించి వివరించడం జరిగింది. విద్యార్థులకు డయల్ 100 గురించి షీ టీమ్ గురించి, సైబర్ క్రైమ్, గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ రాజశేఖర్, మురళి, పరుశురాం, దేవయ్య, సమ్మయ్య లు పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్ర లో పాల్గొన్న హుజురాబాద్ నియోజకవర్గ
# యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ సజ్జు

**జమ్మికుంట అక్టోబర్ 29 (ప్రజామంటలు):** దేశంలో రానున్న కాలంలో మార్పు కోసం రాహుల్ గాంధీ చేస్తున్న భారత్ జోడో యాత్ర తెలంగాణ లో కొనసాగుతుండగా ఈ యాత్ర మక్తల్ నుండి మద్నూర్ వరకు 375 కి.మీ, 13 రోజులపాటు కొనసాగుతున్న యాత్రలో హుజురాబాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ సజ్జు రాహుల్ గాంధీ వెంట పాదయాత్ర లో



పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జు మాట్లాడుతూ భవిష్యత్ లో ఇటు తెలంగాణ రాష్ట్రములో, అటు దేశ వ్యాప్తంగా మార్పు తీసుకురావడానికి ఈ యాత్ర పునాది అని పేర్కొన్నాడు. ఈ యాత్రకు లక్షలాది మంది స్వచ్ఛందంగా రాహుల్ గాంధీ వెంట నడుస్తున్నారని, జోడో యాత్రకు విశేషమైన స్పందన వస్తుందని పేర్కొన్నాడు.

## ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్
# పద్మశాలీలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

**కొడిమ్యాల అక్టోబర్ 29 (ప్రజామంటలు):** కొడిమ్యాల పట్టణ పద్మశాలి సేవా సంఘం, మండల పద్మశాలి సంఘం, ట్రస్టు, యువజన సంఘ సభ్యులు, మరియు అన్ని గ్రామ కుల భాందవుల సమక్షంలో శనివారం సమావేశమై వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నరేందర్ పద్మశాలిల మనోభావాలు దెబ్బతీసేవిదంగా మునుగోడు ఎన్నికల ప్రచారంలో పద్మశాలీల మగ్గాలపై కాలుపెట్టి పద్మశాలీల మనోభావాలను దెబ్బతీయడాన్ని తీవ్రంగా ఖండించారు. అనంతరం కొడిమ్యాల పట్టణ అధ్యక్షులు చెన్న దేవందర్ ఆధ్వర్యలో ర్యాలీగా వెళ్లి అంగడి బజార్ గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించి, పెద్ద ఎత్తున నినాదలు చేస్తూ నన్నపనేని నరేందర్ దిష్టి బొమ్మను దహనం చేయడం జరిగింది. నన్నపనేని నరేందర్ ఎమ్మెల్యేను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు చెన్న దేవేందర్



మాట్లాడుతూ.... పద్మశాలీల మనోభావాలు దెబ్బతీసిన ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ పై కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే తెరాస పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. మరోమారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పార్టీ పరంగా చర్య తీసుకోవాలన్నారు. పద్మశాలీల మనోభావాలు దెబ్బతీసే పార్టీలకు ఎన్నికల్లో శిక్ష తప్పదన్నారు. ఈలాంటి సంఘటనలు మరోసారి జరుగకుండా పార్టీలు జగ్రత్తగా ఉండాలని హేచ్చరించారు. ఈ సంఘటనపై ఎమ్మెల్యే నరేందర్ భేశరత్తుగా క్షమాపణ చెప్పాలని,లేని పక్షంలో ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ను రాష్ట్రంలోని పద్మశాలీలు ఎక్కడికి వెళితే అక్కడ అడ్డుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసిన మండల మరియు అన్ని గ్రామాల పద్మశాలి భాంధవులందరికీ పట్టణ అధ్యక్షులు చెన్న దేవేందర్ పద్మశాలీయుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చేన్న దేవేందర్ కోశాధికారి గాలిపేల్లి రాజు కార్యదర్శి సామల శేఖర్ ఉప కార్యదర్శి చేన్న దేవయ్య గౌరవఅధ్యక్షులు వడ్లకొండ హనుమండ్లు న్యాయ అధ్యక్షులు అంకం జనార్ధన్ మండల అధ్యక్షులు అంకం దశరథం, ట్రస్ట్ అధ్యక్షులు రాచర్ల శ్రీనివాస్, కార్యదర్శి ఎల్లం పరమేశ్వర్ కోశాధికారి కొండ లక్ష్మణ్, సభ్యులు అడ్లగట్ట గంగాధర్, గాజుల సత్యనారాయణ, సభ్యులు మంచాల భూమేష్, గాలి పెల్లి భూమయ్య, యశ్వంత్, కైలసాని సత్యాలు చెన్న సత్యం గుండెటి రమేష్, బాలే దేవయ్య, యువజన సంఘం అధ్యక్షులు భోగ రాకేష్, కార్యదర్శి వీరబత్తిని రాజు, కోశాధికారి అంకం మహేందర్, ఉపాధ్యక్షులు కొండ అనిల్, సంఘ సభ్యులు బాలె సురేందర్, అంకం శ్రీనివాస్, ఎల్ది రాకేష్, కొక్కుల నరేష్, బాలె మహేందర్, కొక్కుల రాజేష్, గాజుల రాజు, చెన్న రాజు, బింగి గణేష్, కొక్కుల భూమేష్, వేముల రమేష్, తిరుమలాపూర్ గ్రామ అధ్యక్షులు చెట్ పల్లి హరేందర్, చెప్యాల గ్రామ అధ్యక్షులు వడ్లకొండ బుచ్చి రాములు, చేనేత సంఘం జిల్లా అధ్యక్షులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేరం చేస్తే శిక్ష పడుతుందనే భయాన్ని నేరస్తులకు కలిగించాలి

● పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి

**హనుమకొండ అక్టోబర్ 29 (ప్రజామంటలు):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ కు చెందిన ఈస్ట్ జోన్, వెస్ట్ జోన్ పరిధిలో వివిధ



నేరాలకు పాల్పడిన నేరస్థుల నేరాలను కోర్టులో నిరూపించి నేరస్థులకు శిక్షపడటంలో కీలకంగా నిలిచిన ప్రభుత్వ న్యాయవాదులు, పోలీస్ అధికారులు, కోర్టు కానిస్టేబుళ్ళను, పోలీస్ కమిషనర్ డా.తరుణ్ జోషి శనివారం ఘనంగా సన్మానించారు. ఈ ఏడాది ఈస్ట్ మరియు వెస్ట్ జోన్ల పరిధిలో జరిగిన వివిధ రకాల నేరాలకు పాల్పడిన నిందితుల్లో ఐదుగురు నిందితులకు కోర్టు యావజ్జీవ కారాగారశిక్షను విధించగా మరో ఇద్దరు నిందితులకు 7 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది. ఈ నిందితులకు శిక్ష పడటంలో ప్రతిభ కనబరచిన వరంగల్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సత్యనారయణ, జనగాం జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బిక్షపతి, మామూనూర్ ఏసిపి నరేష్ కుమార్, పర్కాల ఏసిపి శివరామయ్య, ఇన్స్ స్పెక్టర్లు విశ్వేశ్వర్, శ్రీనివాస్ తో పాటు కోర్టు కానిస్టేబుళ్ళు మోహన్, చంద్రయ్య, తిరుపతి, భానుచందర్లను పోలీస్ కమిషనర్ ఘనంగా సన్మానించి ప్రశంస పత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... నేరానికి పాల్పడిన నేరస్థుడికి నేరాన్ని నిరూపించేందుకుగాను అధికారులు, నైపుణ్యంతో కూడిన దర్యాప్తును నిర్వహించాలని, కోర్టు కేసులపై పోలీస్ అధికారులు తరుచూ సమీక్షా జరపాలని, అదే విధంగా కోర్టు మానిటరింగ్ సిస్టమ్ ద్వారా పబ్లిక్ ప్రాసిక్యూటర్లను సమన్వయం చేసుకుంటూ.. సకాలంలో న్యాయస్థానానికి సాక్ష్యాధారాలను అందజేసి నిందితులకు శిక్షపడేలా పోలీస్ అధికారులు క్షేత్ర స్థాయిలో దృష్టి సారించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో ఈస్ట్,వెస్ట్ జోన్ల డిసిపిలు వెంకటలక్ష్మి, సీతారాం, సిసిఆర్ బి ఇన్ స్పెక్టర్లు కరుణాకర్, రమేష్ తో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

**చిల్పూర్ అక్టోబరు 29 (ప్రజామంటలు):** మండలంలోని ప్రతి గ్రామాలలో తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతాంగాన్ని ఆదుకోవాలని కనీసం మద్దతు ధర 3000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం చిల్పూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ సిఎచ్ విమల కు అందజేసినారు. ధర్నా కార్యక్రమం అనంతరం మండల అధ్యక్షుడు కస్తూరి యాకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైతు సంఘం మండల కార్యదర్శి సాధం శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ధాన్యానికి ప్రకటించిన మద్దతు ధర క్వింటాల్ కు రూ.2040 లు రైతులకు ఏమాత్రం గిట్టుబాటు కాదని తెలిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం క్వింటాల్ ధాన్యానికి రూ. 3వేలు ప్రకటించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అదనంగా కేరళ ప్రభుత్వం రూ. 800 ఎక్కువ ప్రకటించి క్వింటాల్ ధాన్యాన్ని రూ. 2850 లకు కొనుగోలు చేస్తోందన్నారు. కేరళ తరహాలో రాష్ట్రంలో ధాన్యం సేకరణ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే వానాకాలం వరి ధాన్యం చేతికొచ్చింది. వరి కోతకు మిషిన్లు గంటకు 2800 తీసుకుంటున్నారు. కోత మిషన్ల రేట్లు తగ్గించాలని డిమాండ్ చేస్తున్నాము. కోత మిషన్లు అందుబాటులో లేని చోట అధికార యంత్రాంగం అందుబాటులో ఉంచాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెరచి, కొనుగోళ్ళను చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ మార్గదర్శకాలలో ధాన్యం తేమ శాతాన్ని 17 శాతంగా నిర్ణయించారు. కానీ, అంతకు తక్కువ తేమ ఉన్న ధాన్యాన్ని కూడ మిల్లర్లు కొనుగోలుకు అంగీకరించడం లేదు. కొన్ని చోట్ల తేమ శాతాన్ని చూపి కొనుగోలుకు నిరాకరిస్తున్నారు. పైగా క్వింటాలుకు 5 నుండి 10 కిలోల వరకు తరుగు కింద తగ్గిస్తామంటున్నారు. గత సంవత్సరం మిల్లర్లు, కొనుగోలు కేంద్రాలు ఇదే విధంగా రైతులను మోసగించాయి. తక్షణం ధాన్యం కొనుగోలును చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను పత్తి పంట విస్తారంగా పండిచాలని చెప్పడం జరిగింది. కాబట్టి రైతులు పత్తి పంట వేసుకున్నారు. అధిక వర్షాభావ వాతావరణ పరిస్థితుల రీత్యా దిగుబడి తక్కువగా ఉన్నది. అందువలన క్వింటాలుకు 15వేల రూపాయలు మద్దతు ధర ఇచ్చి, సీసీఐ కొనుగోలు కేంద్రాలు



ఏర్పాటు చేసి రైతులు పండించిన పత్తి పంటను కొనుగోలు చేయాలని,తేమ పేరుతో,గుడ్డి కాయలు ఉన్నాయని,గడ్డి ఉన్నదని,గింజ ఎండలేదని, రైతులను ఇబ్బందుకు గురిచేయవద్దని,అధికారులు గతంలో ఒక్కొక్క రైతు పత్తి వాహనం నుండి 5వేల నుండి 10వేల రూపాయలు వసూలు చేశారని ఆరోపించారు. చిల్లర కాంట వ్యాపారస్తుల నుండి మార్కెట్ చైర్మన్ మరియు అధికారలు చేతివాటం ప్రదర్శిస్తూ రైతులను మోసం చేస్తున్నారని ఇప్పటికైనా చిల్లర కాంట దుకాణాలు సీజ్ చేయాలని ,ఇట్టి విషయం పై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సభ్యులు ఊరడి రవి, సాధం రామరాజు, సాధం మహేష్, పాల్గొన్నారు.

## నిట్ (వరంగల్) డైరెక్టర్ పదవి మరో ఆరు నెలల పొడిగింపు

**హన్మకొండ జిల్లా అక్టోబర్ 29 (ప్రజామంటలు):** కేంద్ర విద్యా శాఖ, జిల్లాలోని జాతీయ సాంకేతిక విద్యా సంస్థ (నిట్) కళాశాల డైరెక్టర్ ఎన్వీ రమణారావు పదవిని మరో ఆరు నెలల పాటు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే దేశంలోని పలు నిట్ కాలేజీల డైరెక్టర్ల నియామక ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ఆలస్యమయ్యే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని పొడిగించినట్లు సమాచారం. కాగా రమణారావు 2017 నుండి వరంగల్ నిట్ డైరెక్టర్ గా కొనసాగుతున్నారు.




## ఉద్యమ కారుడికి అవకాశం కల్పించాలి

**జమ్మికుంట అక్టోబర్ 29 (ప్రజామంటలు):** శాసన మండలి సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ని కలిసిన జమ్మికుంట నేతలు జడ్పీటీసీ శ్రీరామ్



శ్యామ్, సీనియర్ నాయకుడు మైస మహేందర్. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవిని విద్యార్థి నాయకుడు ఉద్యమకారుడు మైస మహేందర్ సతీమణి మైస శ్రీలతకు ఇవ్వాలని పాడి కౌశిక్ రెడ్డి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... టీఆర్ఎస్ పార్టీ కష్టపడ్డ నాయకులకు తప్పకుండా అవకాశాలు కల్పిస్తుందని వారు గుర్తు చేశారు. పార్టీ కి పనిచేసిన వారిని గుర్తించి పదవి ఇస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట జడ్పిటిసి సభ్యులు డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, కో ఆప్షన్ నెంబర్ మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

## భక్తులతో కిక్కిరిసిన పబ్లిక్ గార్డెన్

**హనుమకొండ అక్టోబర్ 29 (ప్రజామంటలు):** జిల్లాలో నాగుల చవితి



సందర్భంగా నగరంలో ఉన్న పబ్లిక్ గార్డెన్ లో ఈ ఉదయం నుంచే భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో, నాగ దేవతలను పూజించే ఉన్న పాముల పుట్టల్లో పాలు పోసి, పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ రోజు భక్తులు, ముఖ్యంగా మహిళలు పుట్టలో పాలుపోసి, ఉపవాస దీక్షను ఆచరిస్తారు. నాగ దేవతలను పూజించడంవల్ల కుజ దోషాలు, కాల సర్ప దోషాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. నాగులచవితి పండుగ రోజన్నా అందరూ తమ కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని భావించి నాగ దేవతకు పూజాదికాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్.. పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

## రక్తదానము కూడా ప్రాణదానమే

**ఎల్కతుర్తి సీ.ఐ. శ్రీనివాస్**

**అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో రక్తదాన శిబిరం**

**భీమదేవరపల్లి అక్టోబర్ 29 (ప్రజామంటలు):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా కాజీపేట ఏసీపీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు కాజీపేటలోని పారాడైజ్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన



రక్తదాన శిబిరంలో ముస్తఫాపూర్, వంగర గ్రామాలకి చెందిన 13 మంది యువకులు ఎస్సై ప్రవీణ్ కుమార్, ఎస్సై మౌనిక రెడ్డిల ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, రక్త దానం చేసిన వారిని అభినందించారు. అత్యవసర స్థితిలో ఉన్న రోగికి రక్తం అవసరం కానీ రక్తదానం పై చాలా మందికి సరైన అవగాహన లేదని దీనిపై శాస్త్రీయ అవగాహన కల్పించాల్సిన అవసరం యువతకు ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్తఫాపూర్ సర్పంచ్ రొంటాల ప్రభాకర్, టిఆర్ఎస్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కండ సంజీవ్ అంబేద్కర్ సంఘం ప్రెసిడెంట్ కడారి బాబు తదితరులు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనం
# వెంకన్నకు ఘనంగా వీడ్కోలు

**హుజురాబాద్ అక్టోబర్ 29 (ప్రజామంటలు):** హుజురాబాద్ మునిసిపాలిటీ నందు కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న చీమ వెంకన్న ను షాద్ నగర్ మునిసిపాలిటీకి బదిలీ చేసినందున, శనివారం రోజు హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక శ్రీనివాస్



ఆద్వర్యం లో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ విధులు నిర్వహించిన సమయములో నాకు పూర్తి సహాయ సహకారాలు అందించిన గౌరవ చైర్ పర్సన్, గౌరవ కౌన్సిల్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది, గౌరవ పట్టణ అధికారులు, పాత్రికేయ మిత్రులకు మరియు పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేసారు.

# వేడెక్కిన ఫామ్‌హౌజ్ రాజకీయం!

ముఖ్యమంత్రి కేసీఆర్‌కూ, భారతీయ జనతా పార్టీకీ మధ్య నడుస్తున్న వ్యూహప్రతివ్యూహాలతో తెలంగాణ రాజకీయం వేడెక్కింది. ఇంతకాలం ఎదురుదాడికి దిగుతూ విమర్శలు గుప్పిస్తూ వచ్చిన కెసిఆర్, ఆయన పరివారం ఇప్పుడు ఫామ్‌హౌజ్ వ్యవహారంతో మరింత తీవ్రంగా దాడికి పదును పెట్టింది. బిజెపి, ప్రధాని మోడీ దిష్టిబొమ్మలను తగులబెట్టడం, వ్యతిరేకంగా ఆందోళనలు, ర్యాలీలు తీయడంతో రాజకీయం కాస్తా హాట్‌గా మారింది. మునుగోడు ఉప ఎన్నిక ముందు ఇది రెండు పార్టీలకు కలసివచ్చే అంశంగా మారింది. ఎవరికి వారు నువ్వే దొంగ అన్న రీతిలో పరిస్పర విమర్శలకు దిగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా ఈ బురదగుంటలో రాయి వేసింది. ఇదంతా టిఆర్ఎస్, బిజెపిల దొంగనాటకం అని తేల్చేసింది. రాహుల్ జోడో యాత్ర కొనసాగుతున్న వేళ కాంగ్రెస్ కూడా ఈ అంశాన్ని తనకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నంలో ఉంది. అయితే బిజెపి దూకుడు రాజకీయాలతో ప్రజలకు పెద్దగా ఒరిగేదమీ లేదు. ఎపి, తెలంగాణల్లో పెద్దగా ప్రజాప్రయోజాలను ప్రభావితం చేసే విధంగా బిజెపి నిర్ణయాలు ఉండడం లేదు. లోపాయకారిగా బిజెపికి మద్దతుగా ఉన్నప్పటికీ జగన్ కూడా బిజెపిని ఎదగనీయకుండా జాగ్రత్త పడుతున్నారు. బిజెపి ఎదిగితే తనకే నష్టం అన్న విషయం జగన్‌కు కూడా తెలుసు. అందుకు ఆయన సొంత ఎజెండాతో ముందుకు సాగుతున్నారు. ఇకపోతే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్రంలోని బిజెపిపై యుద్ధం ప్రకటించి, మోడీని వ్యక్తిగతంగా దుర్భాషలాడుతున్న కేసీఆర్‌కు గుణపాఠం చెప్పాలన్న పట్టుదలతో బీజేపీ అగ్రనాయకత్వం ఉంది. ఈ క్రమంలో మునుగోడు ఉప ఎన్నికను వచ్చేలా బిజెపి ప్లాన్ చేసింది. ప్రచారంలో దూసుకుపోతున్న క్రమంలో అనూహ్యంగా ఎమ్మెల్యేల కొనుగోడలు వ్యవహారం తెరపైకి వచ్చింది. ఆడియో టేపుల వ్యవహారం కూడా వచ్చింది. మొత్తంగా ఇదంతా పక్కాప్లాన్‌తో నడుస్తోంది. ఈ మొత్తం వ్యవహారంలో ఇరు పార్టీలు బురద జల్లుకుం టున్నా.. ప్రజల్లో ఎక్కడా స్పందన కానారావడం లేదు. వారికి అనేక సందేహాలు ఉన్నాయి. ఇది రెండు పార్టీల పరస్పర ఎత్తుగడలో భాగమని గట్టిగా నమ్ముతున్నారు. నిజానికి ఈ వ్యవహారంతో ప్రజలకు ఒరిగే దేమీ లేదు. ప్రజల సమస్యలపై వారికి చిత్తశుద్ధి లేదన్న విషయం కూడా అర్థం అవుతోంది. పరస్పర నిందారోపణలతో రాజకీయం వేడెక్కించగలరేమో కానీ ప్రజలను మెప్పించ లేరు. ఇకపోతే తెలంగాణలో సిఎం కెసిఆర్ వ్యూహం మార్చారు. వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో విజయం సాధించడానికి అనుసరిం చాల్సిన వ్యూహాలపై ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టి సారించారు. గత ఎన్నికల్లో చంద్రబాబు బూచిని చూపించి సునాయాసంగా విజయాన్ని అందుకున్న కేసీఆర్, ఈ పర్యాయం ప్రధాని మోదీ బూచిని చూపించాలనన్న ప్లాన్‌లో ఉన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వ విధానాలు, నరేంద్ర మోడీ, జిఎస్టీ, చేనేత సమస్యలు, ఇలా పలు అంశాలను ఆయుధాలుగా మలచుకున్నారు. అయితే రాజకీయాల్లో కేసీఆర్ కంటే బిజెపి నేతలు రాటుదేలారు. అందులో ప్రధాని నరేంద్ర మోదీ కూడా మహాముదురు మనిషి. కేసీఆర్ వ్యూహాలను ముందే పసిగట్టి ఎదుర్కోవడంలో ముదుర్లు కూడా. ఈ క్రమంలో ఇప్పుడు



ఫామ్‌హౌజ్ వ్యవహారంలో నిజాలు బయటకు రావాల్సి ఉంది. ఇది అనుకూలమా వ్యతిరేకమా అన్నది ఇప్పుడే తెలియ దు. అలాగే దీని ప్రభావం కూడా మునుగోడు ఉప ఎన్నికపై పడదు. ప్రజలు భావోద్వేగాలకు లోనయ్యే రోజులు పోయాయి. మునుగోడులో అంతుచిక్కకుండా ముందుకు సాగుతున్నారు. అక్కడ డబ్బులకే వారు ప్రాధాన్యం ఇస్తున్నారు. మునుగోడు కూడా బిజెపి లేని తలనొప్పి తెచ్చుకుంది. రాజగోపాల్ రెడ్డితో రాజీనామా చేయించి కెసిఆర్‌కు సవాల్ విసిరింది. ఇక్కడ గెలవడం ద్వారా కెసిఆర్‌ను ఢీకొనాలన్న వ్యూహంలో బిజెపి ఉంది. అయితే ప్రజలు కూడా తెలివిమీరారు. గతంలో రాజగోపాల్‌ను గెలిపించిన వారు ఇప్పుడు మళ్లీ గెలిపించాలని లేదు. ఈ ఉప ఎన్నిక ఫలితం ఆధారంగానే రేపటి సాధారణ ఎన్నికల వ్యవహారం సాగనుంది. అయితే జమిలి ఎన్నికల పాఠం పాడుతున్న మోడీ తెలంగాణలో ఇప్పుడున్న పరిస్థితుల్లో గడవు మేరకు ఎన్నికలు జరుపుతారా లేక..కేంద్రంతో పాటు ఒకేసారి జరుపుతారా అన్నది చూడాలి. షెడ్యూల్ ప్రకారం ఎన్నికలకు వెళ్లాలనుకుంటే కేంద్ర ఎన్నికల కమిషన్ సహకరించ కుండా సాధారణ ఎన్నికలతో కలిపి నిర్వహిస్తే పరిస్థితి ఏమిటన్నది కూడా ఆలోచించాల్సిన విషయం. సాధారణ ఎన్నికలతో కలిపి అసెంబ్లీ ఎన్నికలు జరిపితే పరిస్థితి బీజేపీకి అనుకూలంగా ఉంటుందన్న వాదనా ఉంది. తెలంగాణలో అధికారంలోకి రావాలన్న పట్టుదలతో బిజెపి ఉంది. తాజా ఘటనల నేపథ్యంలో మరోమారు బిజెపి నేతలు,కేంద్రమంత్రులు గట్టిగానే జవాబు ఇస్తున్నారు. మీసం మెలేస్తు న్నారు. టిఆర్ఎస్‌కు దీటుగా ఎదురుదాడి చేస్తున్నారు. మొయినాబాద్ ఫామ్ హౌజ్ వ్యవహారం అంతా కెసిఆర్ కనుసన్నల్లో నడిచిన డ్రామాగా అభివర్ణిస్తున్నారు. దీనిని నిగ్గు తేల్చాలని తమ ముందున్న అన్ని మార్గాలను ఎంచుకున్నారు. ఈ కారణంగానే రాజగోపాల్ రెడ్డిని పార్టీలో చేర్చుకొని ఉప ఎన్నిక జరిపించి అక్కడ గెలవడం ద్వారా ప్రజాభిప్రాయం బీజేపీకే అనుకూలంగా ఉందని చాటి చెప్పాల న్నది కమలనాథుల లక్ష్యం. నిజంగా రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేసి బీజేపీ తరఫున పోటీ చేసి గెలిస్తే మాత్రం నష్టపోయేది టీఆర్ఎస్‌తో పాటు కాంగ్రెస్ కూడా. ఒక్క మాటలో చెప్పాలంటే మునుగోడు స్థానానికి ఉప ఎన్నిక జరిగితే మూడు ప్రధాన పార్టీలకూ అది జీవన్మరణ సమస్య అవుతుంది. మునుగోడు లో కాషాయ జెండా ఎగిరితే మాత్రం కమలదళం బలం పెరిగిపోతుంది. పార్టీలో చేరికలు ఊపందు కుంటాయి. ఇప్పటికైతే అటూ ఇటూ చేరికలు కొనసాగుతున్నాయి. ఎత్తులు పై ఎత్తులు వేస్తున్నారు.

బూరనర్సయ్య గౌడ్‌ను చేర్చుకున్నందుకు ఎదురుదెబ్బగా స్వామిగౌడ్‌ను, దాసోజ్ శ్రవణ్‌ను రప్పించారు. అయితే ఇవన్నీ పెద్దగా ప్రభావం చూపుతా యని అనుకోవడానికి లేదు. ఉప ఎన్నికలో ప్రలోభాలే బాగా పనిచేస్తాయి. మునుగోడులోనూ అదే కనిపిస్తోంది. రాష్ట్రంలో బీజేపీ బలం పెరుగుతున్నప్పటికీ అధికారంలోకి రావడానికి ఆ బలం సరిపోదు అని వివిధ సర్వేలలో వెల్లడవుతోంది. ఖమ్మం, నల్లగొండ వంటి జిల్లాల్లో పార్టీ సంస్థాగతంగా బలహీనంగా ఉంది. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే సొంతంగానే మెజారిటీ సమకూర్చుకోవాలి. మెజారిటీకి ఏ మాత్రం సీట్లు తగ్గినా టీఆర్ఎస్, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు సహకరించవు. ఆ పరిస్థితి వస్తే బీజేపీకి వ్యతిరేకంగా ఈ మూడు పార్టీలూ చేతులు కలుపుతాయి. ఇప్పటికే బిజెపికి వ్యతిరేకంగా లోపాయకారి వ్యవహారాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో తాజా వ్యవహారాలు ఎటువైపు దారితీస్తాయో చూడాలి.



## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## సింహం గర్వభంగం

అనగనగా ఒక అడవిలో ఒక సింహం నివసిస్తుండేది . అడవికి రాజు అని గర్వంగా వ్యవహరించేది. సాటి జంతువులను హింసించి ఆనంద పడుతూ వుండేది. తను ఏ జంతువును ఆహారంగా కోరితే అది వెళ్ళి బలి కావాల్సిందే, ఒకరోజు జింక వంతు వచ్చింది, సింహం కోరిక ప్రకారం దగ్గరకు వచ్చి నిలుచుంది, కంట్లో నీళ్ళు పెట్టుకుంది బాధగా " ఏడిస్తే నిన్ను వదిలేస్తాను అనుకున్నావా.. అదేం కుదరదు, బలి కావాల్సిందే, ఈ అడవికి రాజును నేనే, నేను చెప్పినట్టే జరగాలి " అంటూ గర్జించింది సింహం, " నాకు చిన్న చిన్న పిల్లలు ఉన్నారు నేను నీకు ఆహారం అయితే





అవి ఆకలితో చనిపోతాయి.. నన్ను వదిలి పెట్టు సింహరాజమా " అని ప్రాధేయపడింది, సింహం గట్టిగా నవ్వింది " అదేం కుదరదు, నా దగ్గర కథలు చెప్పకు " అంటూ మిగతా జంతువులన్నీ చూస్తుండగానే సింహానికి జింక ఆహారం అయింది.

ఒకరోజు జంతువులన్నీ ఒక చోట చేరి, " ఇలా రోజూ మనం ఆ సింహానికి బలి అవుతున్నాం, ఇలా ఎన్నాళ్ళు తింటూపోతే మనలో ఒకరు కూడా మిగలరు, అందుకు ఒక ఉపాయం ఆలోచిద్దాం " అంది నక్క, " ఏంటో చెప్పండి " అంది దుప్పి " ఒక్కొక్కరు బలి కావడం కంటే అందరూ ఏకమై సింహాన్ని చంపేద్దాం " అంది నక్క, పక్కనే వున్న కుందేలు నవ్వింది " ఇది సాధ్యమయ్యే పనేనా ఎంతైనా అడవికి రాజు సింహం. పైగా దాని బలగం చాలా వుంది, అవి మనపై దాడి చేస్తే మనం తట్టుకోగలమా "అంది కుందేలు " అది నిజమే.మరి ఏం చేయాలి,," అంటూ సుదీర్ఘంగా ఆలోచించింది నక్క. " ఒక పని చేద్దాం, అది బాగా నిద్రపోయాక, ఏ అర్ధరాత్రో వెళ్ళి చంపేద్దాం " అంది కుందేలు " నీ తెలివి తెల్లారింది, ఆ సింహం రాత్రి వేళ నిద్రపోదు, అడవి అంతా గాలిస్తూ వుంటుంది " అంది నక్క, " సరే మరేం చేయలేమా " అంది కుందేలు

" ఇప్పుడు మన సమయం బాగలేదు, ఇళ్ళకు వెళదాం రండి, రేపు చూద్దాం " నక్క అనగానే, ఆ పక్కనే వున్న తోడేలు గట్టిగా ఏడ్చింది " ఎందుకు ఏడుస్తున్నావు మిత్రమా ఏమైంది " అని ఆశ్చర్యబోతూ ప్రశ్నించింది నక్క, " నీ ఉపాయంతో దాని పీడ ఈరోజుతో విరగడ చేస్తావనుకున్న. నీ వలన కూడా కాలేదంటే బతుకు ప్రశ్నార్థకంగా వుంది, రేపటి వంతు నాదే " అంటూ తోడేలు ఏడుస్తుంటే మిగతా జంతువులన్నీ కళ్ళల్లో నీళ్ళు నింపుకున్నాయి," బాధపడకు మిత్రమా " అని అన్ని జంతువులు దాన్ని ఒదర్చాయి. ఐనా తోడేలులో బెరుకు పోలేదు, " నా సంగతి వదిలేయండి, నేను రేపు ఎలాగో బలి కాక తప్పదు, మీరైనా ఒక ఉపాయం పన్ని దాన్ని చంపేయండి, అప్పుడైనా జంతవులన్నీ ప్రాణాలతో మిగులుతాయి " అంటూ కన్నీళ్లు తుడుచుకుంటూ ముందుకు నడిచింది తోడేలు, జంతువులన్నీ చాలా బాధపడ్డాయి.

చివరికి సింహాన్ని ఏమీ చేయలేకపోయాయి, అలా కాలం జరిగిపోతూనే వుంది, సింహానికి కాలక్రమేణ వయసు తగ్గిపోతూ వచ్చింది. యుక్తవయసులో వన్న చలాకీతనం ఇప్పుడు లేదు, కదలలేని పరిస్థితికి వచ్చింది, తన రాజరికం, పెత్తనం ధాంబీకం అన్నీ తగ్గిపోయాయి.

కొద్ది రోజులు జరిగిన పిమ్మట, వర్షాలు సరిగా పడకపోవడంతో అడవి మొత్తం ఎండిపోయింది, ఆహారం దొరకడం కష్టమైపోయింది, అదే సమయంలోనే అడవికి ఎవరో ఆకతాయిలు నిప్పు పెట్టడంతో కాలిపోతూ వచ్చింది, అడవిలో వుంటే అందరం అగ్నికి ఆహుతి ఐపోతామని తలచి, జంతువులన్నీ అడవిని వదిలి పారిపోవడం ప్రారంభించాయి, ఎటు కదలలేని సంహరాజు మాత్రం ఒక చెట్టు కిందనే వుండిపోయింది, నిప్పుల్లో కాలిపోతానని భయంతో వణికిపోతోంది. ఏ జంతువు తనని పట్టించుకోలేదు, ఎవరి ప్రాణాలు వాళ్ళు అరచేతిలో పట్టుకుని పారిపోతున్నాయి.

"రక్షించండి, రక్షించండి " అని సింహం అరుస్తున్నా తన సాటి జంతువులు కూడా పట్టించుకోనట్టు వెళ్ళి పోతున్నాయి, అక్కడికి ఒక ఏనుగు వచ్చింది, భయంతో అరుస్తున్న మృగరాజును చూసి " నువ్వు వయసులో వున్నప్పుడు సాటి జంతువులనే కనికరం లేకుండా బలి తీసుకున్నావు, ఆఖరికి నా బిడ్డను కూడా నా కళ్ళెదుటే ప్రాణం తీసావు, ఇప్పటికైనా తెలిసొచ్చిందా ప్రాణం విలువ, ఐనా ఒక సాటి జంతువుగా నిన్ను కాపాడుతాను " అంటూ ఆ ముసలి సింహాన్ని తన బలంతో అడవి దాటించింది ఏనుగు, తన తప్పును తెలుసుకున్న సింహం. ఏనుగు దణ్ణం పెట్టి పశ్చాత్తాపం పడింది

- నెల్లుట్ల సునీత, ఖమ్మం
7989460657

# కళా తపస్వి శాంతారామ్

### అక్టోబర్ 30... దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత శాంతారామ్ వర్ధంతి

శాంతారాం రాజారాం వణకుద్రే (నవంబరు 18, 1901 – అక్టోబరు 30, 1990) భారత దేశపు చలన చిత్ర రంగంలో చరిత్ర సృష్టించిన అద్భుత చిత్ర నిర్మాత, దర్శకుడు, నటుడు వి. శాంతారామ్. ఆయన ఒక కళా తపస్వి. శాంతారామ్ దాదాపు ఏడు దశాబ్దాలుగా చిత్ర నిర్మాతగా వృత్తిని కలిగి చలనచిత్ర మాధ్య మాన్ని సాంఘిక మార్పుకు సాధనంగా వినియోగించు కోవడానికి ప్రయత్నం చేశారు. ప్రారంభ చిత్ర నిర్మాతలలో ఆయన ఒక వైపు మానవతా వాదాన్ని సమర్థించడానికి,



మరోవైపు మూరత్వం మరియు అన్యాయాన్ని బహిర్గతం చేయడానికి చిత్రాలను విజయ వంతంగా ఉపయోగించారు.

ఆయన "డా.కోట్నిస్ కీ అమర్ కహానీ" (1946), "అమర్ భూపాలి" (1951), "దో ఆంఖె బారహ్ హాథ్" (1957), "నవ రంగ్" (1959), "దునియా నా మానే" (1937),"పింజ్రా" (1972) వంటి చిత్రాల తో అందరికి పరిచితుడు.

ఆయన తీసిన చిత్రాలన్నీ ఆణి ముత్యాలే. ప్రతీ చిత్రంలో ఏదో ఒక కళకు ప్రాముఖ్యత ఇచ్చి నిర్మించారు' ఝనక్ ఝనక్ పాయల్ బాజేలో' నృత్యానికి, 'నవరంగ్' లో కవిత్వానికి, 'గీత్ గాయా పత్తరోన్' చిత్రంలో (తెలుగులో 'అమరశిల్పి జక్కన' చిత్రానికి ఆధారం. సాంఘిక చిత్రంగా మలిచారు) శిల్పానికి, ఇలా ఎన్నో కళలని దృశ్య కావ్యాలుగా మనకి అందించారు. వారి చిత్రాలలో పాటలు అమృత గుళికలు. 'జల్ బిన్ మఛిలీ' చిత్రంలో ఒక పాము డాన్స్ చాలా అద్భుతం గా ఉంటుంది. అది మన తెలుగుచిత్రం 'అగ్నిపూలు' లో జయప్రద చేశారు. అంతే కాదు వారి చిత్రాలు సందేశాత్మకంగా ఉండి ప్రజలని ఆలోచింప జేసేలా ఉంటాయి. ఉదాహర ణకి 'తూఫాన్ అవుర్ దియా' చిత్రంలో ఎన్ని కష్టాలు వచ్చినా ఎదుర్కొని నిలబడాలని, 'దో ఆంఖేన్ బారా హాత్' చిత్రంలో మంచితనంతో ఎంత దుర్మార్గులనైనా మార్చ వచ్చునీ, 'సుభా క తారా' చిత్రంలో వితంతు వివాహ సంస్కరణ గురించి చెప్పారు.. ఇలా ఎన్నో అద్భుత చిత్రాలు ఆయన దర్శకత్వంలో వెలువడ్డాయి.

డా వి.శాంతారామ్ మహా రాష్ట్ర లోని కొల్హాపూర్‌కు సమీప గ్రామంలో తేదీ-18-11-1901వ సంవ త్సరంలో జన్మించారు. 1921లో నటుడిగా చిత్ర రంగ ప్రవేశం చేసిన ఆయన మూకీ, టాకీలు అన్నీ కలిపి 25 చిత్రాల్లో నటించారు. సుమారు 90 సినిమాలు నిర్మించారు. వీటిలో 55 సినిమాలకు స్వయంగా ఆయనే దర్శకత్వం కూడా వహించారు. కళాత్మక, వ్యాపార దృక్పథాలను మేళ వించిన విలక్షణ దర్శకునిగా పేరుగాంచారు. అమరజ్యోతి, ఆద్మీ, దునియా న మానే, పడోసీ, స్త్రీ, అమర్ భూపాలీ, డా కోట్నిస్ కీ అమర్ కహానీ మొదలగు సినిమాలు శాంతా రామ్ దర్శ కత్వంలో వచ్చిన కొన్ని ఆణి ముత్యాలు. నవరంగ్, గీత్ గాయా పత్థరోంనే, ఝనక్ ఝనక్ పాయల్ బాజే మొ చిత్రాల్లో కళాకారుడి అంతరంగాన్ని, ఆవేదనను ఆవిష్కరించారు. 'శాంతారామ' అనే పేరుతో తన ఆత్మకథను రాసుకున్నారు. చిత్రపరిశ్రమకు ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ... 1985లో కేంద్ర ప్రభుత్వం 'దాదా సాహెబ్ ఫాల్కే' అవార్డును బహూక రించింది. ఉత్తమ దర్శకుడికి ఫిల్మ్‌ఫేర్ అవార్డు (1957)బీ దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుబీ పద్మ విభూషణ్‌బీ నాగపూర్ విశ్వ విద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ పొందిన ఆయన అక్టోబరు 30, 1990 వ సంవత్సరంలో మరణిం చాడు.




-ఆర్కె సంగనభట్ల
9440595494

# మునుగోడుపై బిజెపి అసత్యాలు

- ఇప్పుడు సమస్యలు పట్టించుకుంటామంటే నమ్మాలా
- పాల్వాయి స్రవంతికి మద్దతుగా రేవంత్ ప్రచారం
- ఉప ఎన్నికల్లో వివాదాలు చేయడం వారికి అలవాటే
- దుబ్బాక,హుజారాబాద్‌లో ఇలాగే జరిగింది
- టిఆర్ఎస్, బిజెపిలపై మండిపడ్డ రేవంత్



**నల్లగొండ,అక్టోబర్29(ప్రజామంటలు):** మునుగోడు సమస్యలు ఎన్నడూ బిజెపి పట్టించుకోలేదని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఇప్పుడు పట్టించుకుని పనిచేస్తామని అంటే ప్రజలు నమ్ముతారా అని ప్రశ్నించారు. మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతితో కలసి ఆయన ప్రచారం నిర్వహించారు. పాల్వాయి గోవర్ధన్ రెడ్డికున్న మంచిపేరు ఇప్పుడు కాంగ్రెస్‌ను గెలిపిస్తు ందన్నారు. టిఆర్ఎస్,బిజెపిలు ఎనని కుట్రలు చేసినా కాంగ్రెస్ గెలుపును ఆపలేరని అన్నారు.



అలాగే కాంగ్రెస్‌ను తక్కువ చేయాలని బిజెపి, టిఆర్ఎస్‌లు కుట్ర చేస్తున్నారని మునుగోడు ఉపఎన్నిక సందర్భంగా రేవంత్ మాట్లాడారు. మునుగోడు సమస్యలపై కొట్లాడకుండా రాజగోపాల్ రెడ్డి మీ ఓట్లను అమ్ముకున్నాడని దుయ్య బట్టారు. మునుగోడు ప్రజల ఆత్మగౌరవాన్ని ఢీల్లీ పెద్దల దగ్గర తాకట్టు పెట్టారని, అమ్ముడు పోయిన రాజగోపాల్ మళ్లీ కొట్లాడుతానంటే ప్రజలు నమ్మరన్నారు. మునుగోడు సమస్యలపై అసెంబ్లీలో కొట్లాడే తెగువ మన ఆడబిడ్డ పాల్వాయి స్రవంతికే ఉందన్నారు. మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి స్రవంతి సవాల్‌ను విసిరితే రాజగోపాల్ రెడ్డి పారిపోయా దని, తడిగుడ్డతో గొంతు కోసే బిజెపి, తడిబట్టల ప్రమాణాలను జనం నమ్మరని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కసారి ఆడబిడ్డకు అవకాశం ఇవ్వాలని మునుగోడు ప్రజలను కోరారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పరిధిని తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి విమర్శించారు. దుబ్బాక ఉప ఎన్నిక సమయంలో రఘునందన్‌ను ప్రభుత్వం చంపేస్తోందని ప్రచారం చేసి సాను భూతి క్రియేట్ చేశారని... హుజురాబాద్‌లో ఈటల సానుభూతితో గెలిచారని తెలిపారు. దుబ్బాక, హుజురాబాద్ ఎన్నికల్లో దొరికిన డబ్బు ఏమైందని ప్రశ్నించారు. రఘునందన్‌రావుపై పెట్టిన కేసులు ఏమయ్యా యన్నారు. ఈటల ఆక్రమించుకున్న భూములు ఎక్కడ పోయాయని నిలదీశారు. ఈటలపై అక్రమాల ఆరోపణలు ఎన్నికలు పూర్తవగానే ఆగిపోయాయని గుర్తు చేశారు. కేసీఆర్, అమిత్‌షా కలిసి కాంగ్రెస్‌ను బలహీనపరుస్తున్నారని ఆరోపిం చారు.

బీజేపీ, టీఆర్ఎస్ వీధి నాటకాలు వేస్తారని 8 రోజుల కిందే చెప్పానని తెలిపారు.కోట్లు దొరికాయంటున్నారు కానీ.. రికవరీ చూపడం లేద న్నారు. రాహుల్ పాదయాత్ర మొదలైన నాటి నుంచి టీఆర్ఎస్, బీజేపీ నాటకాలు మొదలయ్యా యని అన్నారు. కేసీఆర్, కేటీఆర్‌కు ఫామ్‌హౌస్‌లు బాగా కలిసొస్తాయని రేవంత్‌రెడ్డి యెద్దేవా చేశారు.

# అడ్డదారుల్లో కుట్రలకు పాల్పడుతున్న బిజెపి

### పథకాలు ఆగిపోతాయని అన్నట్లు తప్పడు ఫిర్యాదు

### కలెక్టరేట్‌లో వివరణ ఇచ్చిన మంత్రి జగదీశ్ రెడ్డి



**నల్లగొండ,అక్టోబర్29:** మునుగోడులో ఓటమి పాలవుతామనే అడ్డదారుల్లో బీజేపీ కుట్రలకు పాల్పడుతూ, చిల్లర ప్రయత్నాలు చేస్తోందని మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శించారు. కలెక్టరేట్‌లో ఈసీ ఉన్నతాధికారులను కలిసి శుక్రవారం తనకు జారీ చేసిన నోటీసుపై మంత్రి జగదీశ్‌రెడ్డి వివరణ ఇచ్చారు. టీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేయకుంటే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని తాను మాట్లాడినట్లు ఈసీ అధికారులకు తప్పుడు ఫిర్యాదులు ఇచ్చారని, ఈసీ తనకు జారీ చేసిన నోటీసుపై సమాధానం ఇచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు. టీఆర్ఎస్ ప్రజా సంక్షేమం కోసం కట్టుబడిన పార్టీ అని చెప్పారు. బావులకాడ దగ్గర మోటార్లకు మీటర్లు పెట్టాలన్న బీజేపీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని మొదటి నుంచి చెబుతున్నామన్నారు. బావుల వద్ద మీటర్లు రాకుండా కేసీఆర్ అడ్డుకుంటారన్నారు. గత కొంతకాలంగా తెలంగాణ విద్యుత్ రంగాన్ని దెబ్బతీసే కుట్రలు బీజేపీ చేసిందని ఆరోపించారు. సంక్షేమ పథకాల అమలులో ఉన్నది ఉన్నట్లు చెబుతామన్నారు. గుజరాత్‌లో ఆరు గంటల విద్యుత్ మోటార్లకు మీటర్లు ఉన్నాయని, అక్కడ తెలంగాణ తరహాలో రైతుబంధు, రైతు బీమా, పెన్షన్లు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లేవన్నారు. తాము అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చెబుతామన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని కుట్రతోనే మునుగోడు ఉప ఎన్నికను బీజేపీ తీసుకొచ్చిందని ప్రజలకు చెబుతామన్నారు. బీజేపీ తప్పుడు ఫిర్యాదులకు, తాము భయపడమని స్పష్టం చేశారు. మునుగోడు ప్రజలకు చెప్పడానికి ఏమీ లేకనే బీజేపీ ఇలాంటి కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఏడు దశాబ్దాలు కాంగ్రెస్, బీజేపీ పెంచి పోషించిన ఎలోరైడ్ రక్కసిని ఎనిమిదేళ్లలోనే తరిమి కొట్టామన్నారు. గత ప్రభుత్వ హయాంలో మునుగోడులో నాశనమైన వ్యవసాయ రంగాన్ని గాడిలో పెట్టామని, 24 గంటల ఉచిత విద్యుత్‌తో మునుగోడు వ్యవసాయం అద్భుతంగా మారిందని మంత్రి తెలిపారు. మునుగోడు ప్రజల ఆదాయం, స్థిరాస్తి విలువ పెరిగిందన్నారు. మునుగోడు ప్రజలు కేసీఆర్ వెంటే నడుస్తారని, బీజేపీకి ఓటమి భయం పట్టుకుందన్నారు. ఈసీ నోటీసుకు తాను ఇచ్చిన సమాధానం వారు సంతృప్తి చెందుతారని అనుకుంటానని మంత్రి తెలిపారు.

# అజారుద్దీన్‌కు మంత్రి హరీష్ రావు పరామర్శ

**హైదరాబాద్,అక్టోబర్29(ప్రజామంటలు):** పితృవియోగంతో బాధలో ఉన్న హెచ్‌సీఏ అధ్యక్షుడు, భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్‌ను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు పరామర్శించారు. శనివారం ఉదయం హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన మంత్రి.. పితృవియోగ బాధ నుంచి అజారుద్దీన్ త్వరగా కోలుకోవాలని ఆకాం క్షించారు.

ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అజారుద్దీన్ తండ్రి మహ్మద్ యూసుఫ్ సుదీర్ఘకాలంగా ఊపిరితిత్తుల సమస్యతో బాధపడున్నారు. పరిస్థితి విషమించడంతో ఈ నెల 18న కన్నుమూశారు.

# నేడు చండూరులో సీఎం కెసిఆర్ సభ

(మొదటి పేజీ తరువాయి)

నేతలు ఏర్పాట్లను పరిశీలించారు. చండూరులో ఆదివారం జరగనున్న సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు. ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, టీఎస్ఐఐడీసీ చైర్మన్ బాలమల్లు తదితరులతో కలిసి హెలీప్యాడ్ ప్రాంతాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ అనేక అద్భుత పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను రెండు కళ్ళ లా చూస్తున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ వల్లే రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి జరగడమే కాకుండా, అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచిందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే మునుగోడు గెలుపునకు బాటలు వేస్తాయన్నారు. తెలంగాణ అభివృద్ధి సీఎం కేసీఆర్ తోనే సాధ్యమని, అందుకే ఎక్కడికి వెళ్లినా, ఎవరిని కలిసినా టీఆర్ఎస్ కే తమ ఓటు అని చెప్తుతున్నారని వివరించారు. వారి నుంచి వస్తున్న పాజిటివ్ స్పందన చూస్తే టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయమని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ సభకు చండూరు మున్సిపాలిటీ తోపాటే, మునుగోడు నియోజకవర్గం మొత్తం నుంచి ప్రజలు వేలాదిగా తరలివచ్చే విధంగా చూడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇదిలావుంటే అభివృద్ధిలో పోటీపడకుండా దొంగచాటుగా దెబ్బతీయాలని బిజెపి నేతలు కుట్ర పన్నారని టిఆర్ఎస్ ఎమ్మెల్సీ సారయ్య విమర్శించారు. మునుగోడులో టీఆర్ఎస్ విజయం ఖాయమని అన్నారు. సీఎం సభ ట్రెండ్ సెట్టర్ అవుతుందని, సభకు అన్ని వర్గాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తుందని వివరించారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి కేసీఆర్ చండూర్ మండలం బంగారి గడ్డ వద్ద సభ జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వెల్లడించారు. పార్కింగ్ కోసం మండలాల వారీగా వేరు వేరుగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. టీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ ఏర్పాటును చూసి బీజేపీ ఉలిక్కిపడుతుందని అన్నారు. చండూరులో ఆదివారం సీఎం కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఎమ్మెల్సీ సారయ్య మీడియాతో మాట్లాడారు. తెలంగాణ మోడల్ దేశం యావత్తు కావాలని డిమాండ్లు వస్తుంటే బీజేపీ నాయకులకు నిద్రపట్టడం లేదని ఆరోపించారు. కేసీఆర్ పాలనను అంతం చేసేందుకు ఎమ్మెల్యేల కొనుగోలు కుట్రలు చూస్తుంటే బీజేపీ వ్యవహారం జుగుప్సాకరంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు తప్పు అని తెలుసుకోకుండా బండి సంజయ్ యాదాద్రిపోయి నానా హంగామా చేసి అభాసు పాలయ్యాడని ఆరోపించారు.బీజేపీ భాగోతంపై వీడియోలు, ఆడియోలు బయటికి వస్తున్నాయని, వీటికి సంబంధించిన ఆధారాలు పక్కాగా ఉన్నాయని వెల్లడించారు.

## జూటా, జుమ్లా బీజేపీపై..

# టీఆర్ఎస్ ఛార్జ్‌షీట్

(మొదటి పేజీ తరువాయి)

అభిప్రాయపడ్డారు. 8 ఏళ్ల పాలనలో బీజేపీ చేసిందేమీ లేదని తప్పుబట్టారు. బీజేపీ దివాళాకోరు రాజకీయాలు చేస్తోందని దుయ్యబట్టారు. మునుగోడు ఉపఎన్నికలో అసాధారణ పరిస్థితి కనిపిస్తోందన్నారు. బీజేపీ నేతలు వ్యక్తిగత దూషణలు చేస్తున్నారని, ఫ్లోరోసిస్ సమస్యపై బీజేపీ ఎందుకు స్పందించడంలేదని కేటీఆర్ ప్రశ్నించారు. మిషన్ భగీరథకు రూ.19వేల కోట్లు ఇవ్వాలని.. నీతి అయోగ్ సిఫార్సు చేసినా పట్టించుకోలేదని విమర్శించారు. నల్లగొండ జిల్లాను బీజేపీ పట్టించుకోలేదు. ఏ ప్రధాని చేయని తప్పు నరేంద్ర మోదీ చేశారు. చేనేతపై పన్ను వేసిన తొలి ప్రధాని మోదీనే. మునుగోడును రాజగోపాల్‌రెడ్డి అనాధలా వదిలేశారు. తెలంగాణలో హ్యాండ్లూమ్ పార్క్ కట్టలేదు. యాదాద్రి పవర్ ప్రాజెక్ట్‌కు రుణాలు ఆపారు. కృష్ణా జలాల పంపకాల్లో నికృష్టమైన రాజకీయం చేస్తున్నారు. తెలంగాణలో ఒక్క ప్రాజెక్ట్‌కూ జాతీయ హోదా ఇవ్వలేదు. విభజన చట్టాన్ని అమలు చేయకుండా.. తెలుగు రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారు. నోట్ల రద్దు పనికిమాలిన నిర్ణయం. ముడి చమురు ధర పెరగలేదు కానీ.. మోదీ చమురు ధర పెరిగింది. ఐదేళ్లుగా గిరిజన రిజర్వేషన్లపై తాత్సారం చేస్తోంది. గిరిజన యూనివర్సిటీలను ఇప్పటికీ ఏర్పాటు చేయలేదు. సంక్షేమ కార్యక్రమాలను ఉచితాలు అంటున్నారు. కార్పొరేట్ దోస్తుల కోసమే బీజేపీ పనిచేస్తోంది. తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ, నవోదయ స్కూల్ ఇవ్వలేదు. మోదీ హయాంలోనే రూపాయి పతనం




అయ్యింది. మోదీ ఒక్కరే రూ.100 లక్షల కోట్ల అప్పు చేశారు అని కేటీఆర్ విమర్శించారు. ప్రజలకు దొంగ ఎవరో.. దొర ఎవరో అర్థమైంది. దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ మనది. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంపై దర్యాప్తు సంస్థలు తమ పని తాము చేస్తుంటాయి. ఇప్పుడు మేం ఏం మాట్లాడినా వక్రీకరిస్తారు. పరిశోధన చేస్తున్న సంస్థలు సమాచారం ఇస్తాయి. మేం బాధ్యత గల వ్యక్తులం. చట్టం కచ్చితంగా తన పని తాను చేస్తుంది. సందర్భానుసారంగా సీఎం, దర్యాప్తు సంస్థలు వివరాలు వెల్లడిస్తాయి. దర్యాప్తు సంస్థలను ప్రభావితం చేసేలా మాట్లాడము. తొందర పడవద్దని మా పార్టీ నాయకత్వానికి చెప్పా. సమయానుసారం సీఎం అన్ని విషయాలు మాట్లాడతారు. ప్రమాణాలతో సమస్యలు పరిష్కారమైతే ఇంక పోలీసులు ఎందుకని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై మంత్రి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎనిమిదేళ్లలో కేంద్రం తెలంగాణకు చేసింది సున్నా అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ, మోడీ సర్కార్‌పై పలు ఛార్జ్ షీట్‌లు దాఖలు చేస్తున్నట్లు చెప్పారు. ఫ్లోరోసిస్ అరికడదాం అంటే.. బీజేపీ చలించనందుకు ఛార్జ్ షీట్. బీజేపీ భావదారిద్యాన్ని ఎండగట్టడానికి జూటా జుమ్లా పార్టీ మీద ఛార్జ్ షీట్.

కొత్త నవోదయ పాఠశాల ఇవ్వనందుకు, గిరిజన యూనివర్శిటీ ఏర్పాటు చేయనందుకు ఛార్జ్ షీట్. బీసీల జనగణనను పట్టించుకోని మోడీ సర్కార్‌పై బీసీ సోదరుల పక్షాన ఛార్జ్ షీట్. ఎత్తిపోతల పథకాలను అడ్డుకున్నందుకు కేంద్రంపై ఇంకో ఛార్జ్ షీట్. గిరిజనుల రిజర్వేషన్ 10 శాతానికి పెంచుకునే అవకాశం ఇవ్వని కేంద్రంపై ఛార్జ్ షీట్. ఈ ఎనిమిదేళ్లలో 16 కోట్ల ఉద్యోగాలు సృష్టించాల్సింది పోయి.. ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేస్తున్నందుకు ఛార్జ్ షీట్. చేనేత రంగంపై జీఎస్టీ విధిస్తున్నందుకు బీజేపీపై ఛార్జ్ షీట్. రూ.400 ఉన్న గ్యాస్ సిలిండర్‌ను రూ.1200 చేసినందుకు బీజేపీపై ఛార్జ్ షీట్. మైనారిటీ, అల్పసంఖ్యాకులపై దాడి చేస్తున్నందుకు కేంద్రంపై ఛార్జ్ షీట్. పేదలకిచ్చే సంక్షేమ కార్యక్రమాలను బద్నాం చేస్తున్న మోదీ ప్రభుత్వంపై ఛార్జ్ షీట్. రైతుల మోటార్లకు మీటర్లు పెట్టాలనే దుర్మార్గమైన ఆలోచన చేస్తున్న కేంద్రంపై ఛార్జ్ షీట్. కర్ణాటకలో గీత కార్మికుల పొట్ట కొట్టి, ఇక్కడికొచ్చి కపట ప్రేమను చూపిస్తున్నందుకు ఛార్జ్ షీట్. విభజన చట్టానికి తూట్లు పొడుస్తున్నందుకు మోదీ సర్కారుపై ఛార్జ్ షీట్ అంటూ వెల్లడించారు. మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి,బాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ఉప ఎన్నిక

### మూడ్రోజుల పాటు వైన్ షాపుల మూసివేత




**హైదరాబాద్,అక్టోబర్29(ప్రజామంటలు):** మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో మూడు రోజుల పాటు వైన్స్‌లు, బార్ అండ్ రెస్టారెంట్లను మూసివేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మునుగోడు నియోజకవర్గంలోని వైన్‌షాపులు మూసి వేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. నవంబర్ ఒకటో తేదీ సాయంత్రం 6 గంటల నుంచి 3వ తేదీ సాయంత్రం వరకు, అలాగే 6న వైన్స్‌లు మూసే ఉంచాలన్నారు. ఎన్నికల ప్రకటన వచ్చాక మునుగోడు పరిధిలో మద్యం అమ్మకాలు పెరిగాయని జిల్లా ఎక్సైజ్ అధికారి సంతోష్ తెలిపారు. ఇప్పటివరకు 2,705 లీటర్ల మద్యం, రెండు బైక్‌లు సీజ్ చేశామని, 48 మందిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. మునుగోడు వ్యాప్తంగా 118 కేసులు నమోదు చేసినట్లు వివరించారు. స్వాధీనం చేసుకున్న మద్యం విలువ రూ. 5.59 లక్షలు ఉంటుందన్నారు. ఇదిలా ఉండగా రాచకొండ కమిషనరేట్ పరిధిలోని చౌటుప్పల్, నారాయణపూర్ పరిధిలో వైన్స్ షాపులు మూసివేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

# వచ్చే ఎన్నికల్లో రాజకీయ అరంగేట్రం

### మండి లోక్‌సభ నుంచి పోటీ చేస్తానన్న కంగన

**న్యూఢిల్లీ,అక్టోబర్29(ప్రజామంటలు):** 2024 సార్వత్రిక ఎన్నికల్లో హిమాచల్ ప్రదేశ్‌లోని మండి లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని బాలీవుడ్ నటి కంగనా రనౌత్ పేర్కొన్నారు. ప్రజలు కోరితే రాజకీయాల్లోకి వచ్చేందుకు సిద్ధమని స్పష్టం చేశారు. హిమాచల్ ప్రదేశ్ ప్రజలు తనకు అవకాశం ఇస్తే వారి కోసం ఏ రకంగా సేవలందించేందుకైనా తాను అంగీకరిస్తానని ఓ వార్తా చానెల్‌తో మాట్లాడుతూ ఆమె చెప్పుకొచ్చారు. త్వరలో జరగనున్న హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల గురించి ప్రస్తావిస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ ఇస్తున్న తప్పుడు హామీలను హిమాచల్ ప్రజలు విశ్వసించరని అన్నారు. అక్కడి ప్రజలకు సొంతంగా సోలార్ విద్యుత్ ఉందని, వారు తమ కూరగాయాలను తామే పండించుకుంటారని అన్నారు. హిమాచల్‌లో ఆప్ ఉచిత హామీలు ఆ పార్టీకి ఓట్లు రాల్చవని బాలీవుడ్ క్వీన్ పేర్కొన్నారు. ఇక కంగనా రనౌత్ ప్రస్తుతం ఎమ్జ్గ÷న్సీ మూవీలో దివంగత ప్రధాని ఇందిరా గాంధీ పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాలో అనుపమ్ ఖేర్, సతీష్ కౌశిక్, శ్రేయాస్ తల్పాడె, మిలింద్ సొమన్ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.

# కేజ్రీవాల్‌ది అరాచక వాదన

### మండిపడ్డ కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

**న్యూఢిల్లీ,అక్టోబర్29(ప్రజామంటలు):** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరాచకత్వానికి ప్రతీక అని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ శనివారం ఇక్కడ మండిపడ్డారు. కరెన్సీ నోట్లపై లక్ష్మీ దేవి , గణేశుడి చిత్రాలను పొందుపరచాలని కేజ్రీవాల్ చేసిన విజ్ఞప్తికి సంబంధించి విలేకరుల సమావేశంలో అడిగిన ప్రశ్నకు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి సమాధానమిచ్చారు. రామ మందిర నిర్మాణాన్ని వ్యతిరేకించే అరవింద్ కేజ్రీవాల్ అరాచకానికి ప్రతీక అని, బూటకపు మాటలు మాట్లాడుతున్నాడని, తన బూటకపుతనం నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు కొత్త ప్రచారాలు చేస్తున్నాడని ఠాకూర్ అన్నారు. ఢిల్లీలోని మౌల్వీలకు ఇచ్చిన విధంగానే ఆలయ పూజారులు, గురుద్వారా గ్రంథులు, చర్చి ప్రీస్ట్ లకు కూడా ఆయన ప్రభుత్వం రూ.18,000 అందజేస్తుందా? అని ఆప్ అధినేత కేజ్రీవాల్‌ను కేంద్ర మంత్రి నిలదీశారు. హిమాచల్ ప్రదేశ్‌లో జై రామ్ ఠాకూర్ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వంపై కాంగ్రెస్ ఛార్జిషీట్ గురించి ఠాకూర్ మాట్లాడుతూ, బెయిల్‌పై ఉన్నవారికి ఇతరులపై ఛార్జ్‌షీట్ జారీ చేసే నైతిక హక్కు లేదని అన్నారు.

# విండోస్ 7లో ఇక క్రోమ్ పనిచేయదు

### కొత్త వెర్షన్‌కు అప్‌డేట్ కావాలన్న గూగుల్

**న్యూఢిల్లీ,అక్టోబర్29(ప్రజామంటలు):** వచ్చే ఏడాది నుంచి పాత వెర్షన్ విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్ అంటే విండోస్7, విండోస్ 8.1 వాడుతున్న కంప్యూటర్స్‌లో గూగుల్ క్రోమ్ ఇక పని చేయదు. సెక్యూరిటీ ఫీచర్లు, డేటా ప్రైవసీ, కొత్త ఫీచర్లు, బెటర్ యూజర్ ఎక్స్ పీరియన్స్ కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్టు గూగుల్ ప్రకటించింది . లేటెస్ట్ వెర్షన్లు వచ్చినా.. ఇప్పటికీ చాలామంది పాత విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్‌నే వాడుతున్నారు. సాధారణంగా టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న కొద్దీ చాలా టెక్ కంపెనీలు పాతతరం డివైజ్ లకు వాళ్ల సేవలు ఆపేస్తుంటాయి. ఇప్పుడు గూగుల్ కూడా వాటి బాటలోనే నడుస్తోంది. గూగుల్ తెస్తున్న లేటెస్ట్ క్రోమ్ వెర్షన్ 110, విండోస్ 10 ఆపై వెర్షన్లకు మాత్రమే పనిచేస్తుంది. విండోస్ 7, విండోస్ 8.1 వెర్షన్లు వాడుతున్న వాళ్లు తొందరగా కొత్త వెర్షన్ కి అప్ గ్రేడ్ కావాలని, లేదంటే 2023 ఫిబ్రవరి 7న విడుదల చేసే గూగుల్ క్రోమ్ 110 అప్ డేట్ తో పాత విండోస్ సాఫ్టవేర్లు వాడేవాళ్లు క్రోమ్ సేవలు వినియోగించుకోలేరని గూగుల్ తెలిపింది. దీనివల్ల యూజర్లు సైబర్ అటాక్, ఫ్రాడ్, మాల్ వేర్, వైరస్ అటాక్ ల బారిన పడకుండా ఉంటారు. ఈ అప్ డేట్ సెక్యూరిటీ పరంగా బాగానే ఉన్నా, కొత్త కంప్యూటర్లు కొనలేని వాళ్లకు ఇది భారంగా మారే అవకాశం ఉంది.

# టిఆర్ఎస్‌ను చూస్తే ఉలిక్కిపడుతున్న బిజెపి

### కెసిఆర్ సభ ఏర్పాట్ల పరిశీలన


### ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు

**నల్లగొండ,అక్టోబర్29(ప్రజామంటలు):** టీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ ఏర్పాటును చూసి బీజేపీ ఉలిక్కిపడుతుందని టీఆర్ఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్‌చార్జి , ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు అన్నారు. కేసీఆర్ పాలనను అంతం చేసేందుకు ఎమ్మెల్యేల కొనుగోలు కుట్రలు చూస్తుంటే బీజేపీ వ్యవహారం జుగుప్సకరంగా ఉందని అన్నారు.చండూరులో ఆదివారం సీఎం కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఎమ్మెల్సీ సారయ్యతో కలిసి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ మోడల్ దేశం యావత్తు కావాలని డిమాండ్లు వస్తుంటే బీజేపీ నాయకులకు నిద్రపట్టడం లేదని ఆరోపించారు. ఎమ్మెల్యేల కొనుగోలు తప్పు అని తెలుసుకోకుండా బండి సంజయ్ యాదాద్రిపోయి నానా హంగామా చేసి అభాసు పాలయ్యాడని ఆరోపించారు.బీజేపీ భాగోతంపై వీడియోలు, ఆడియోలు బయటికి వస్తున్నాయని, వీటికి సంబంధించిన ఆధారాలు పక్కాగా ఉన్నాయని వెల్లడించారు. అభివృద్ధిలో పోటిపడకుండా దొంగచాటుగా దెబ్బతీయాలని కుట్ర పన్నారని విమర్శించారు. ఎమ్మెల్సీ సారయ్య మాట్లాడుతూ మునుగోడు లో టీఆర్ఎస్ విజయం ఖాయమని అన్నారు.

# పి.సి.ఓ.ఎస్.తో కృంగిపోతున్న మహిళలు

- డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి,
సైకాలజిస్ట్ ఫ్యామిలీ కౌన్సెలర్

మహిళల మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్న పి.సి.ఒ.ఎస్. పి.సి.ఒ.ఎస్. పాలిసిస్టిక్ ఓవెరియన్ సింద్రోమ్ మహిళల మానసిక ఆరోగ్యంపై తీవ్రమైన ఒత్తిడిని చూపు




తుంది. పి.సి.ఒ.ఎస్. వల్ల మహిళల్లో అసమతుల్య హార్మోన్ల కారణంగా నెలసరి పీరియడ్స్ లలో ఇబ్బంది, గర్భధారణ కష్టతరం, అధిక బరువు, జుట్టు రాలడం వంటి సమస్యలు వేధిస్తూ ఉంటాయి. దీనితో మహిళలు డిప్రెషన్, సోషల్ యాంగ్జయిటీ, ఓ.సి.డి. వంటి మానసిక రుగ్మతల బారిన పడుతున్నారు. మహిళలపై జరిపిన పరిశోధనలలో మూడ్ డిజార్డర్లను ఎదుర్కొనే ప్రమాదం మూడు రెట్లు అధికంగా ఉంటుందని రుజువు చేశాయి.

**భాగస్వామి సహకారం లేనందున మహిళలు**

తమ ఇంటి చుట్టుపక్కల ఉన్న వారి సూటిపోటి మాటలతో ఆత్మన్యూనత భావానికి లోనవుతున్న మహిళల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించడానికి నిరంతరం ఒత్తిడి పనిచేస్తుంది. కొన్ని కొన్ని సందర్భాలలో నిరాశ నిస్పృహలు వెంటాడుతూ ఉంటాయి. కుటుంబ సభ్యులు ముఖ్యంగా భాగస్వామి సహకారం లేనందున మహిళలు మరింతగా కృంగిపోతున్నారు. మహిళల మానసిక ఆరోగ్య సమస్యలను అధిగమించడానికి సరైన జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. శారీరక ఆరోగ్యం ఎంత ప్రధానమో మానసిక ఆరోగ్యాన్ని కాపాడు కోవడం కూడా అంతే అవసరం.

**మహిళలు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోండి**

1.పి.సి.ఒ.ఎస్.తో బాధపడుతున్న మహిళలు తమ లక్షణాలను పట్టించుకోవడం లేదు. పి.సి.ఒ.ఎస్. రోగంగా కాకుండా అదొక కండిషన్ గా మాత్రమే భావించండి.

2.మహిళలు కౌన్సిలింగ్ థెరపీ సెషన్లు తీసుకోవడానికి వెనుకడుగు వేయొద్దు. కౌన్సిలింగ్ మానసిక ధైర్యాన్ని మహిళల్లో పెంపొందిస్తాయి.

3.సైకాలజిస్ట్ సైకోథెరపిస్టుల సహాయాన్ని తీసుకుంటూనే ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం చేయాలి.

4.ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ప్రతిరోజు 6 నుండి 8 ఎన్ని గంటలు నిద్రపోవడం చేయాలి.

5.యోగా మెడిటేషన్ ప్రతి రోజు సాధన చేయాలి.

## అన్ని వర్గాల ప్రజల నుంచి

# విశేష ఆదరణ

### మునుగోడులో ప్రజలు కెసిఆర్ వెంటే

### ప్రచారంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

**నల్లగొండ,అక్టోబర్29:** ఎవరెన్ని కుయుక్తులు పన్నినా టీఆర్ఎస్ గెలుపు ఖాయం అని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మునుగోడు ప్రజల మదినిండా సిఎం కెసిఆర్ గులాబీ జెండానే అని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. శనివారం చౌటుప్పల్ మండలం డి. నాగారం గ్రామంలో మంత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీఎర్ఎస్ అభ్యర్థి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారం సందర్భంగా పలువురు వృద్ధులను, మహిళలను,యువకులను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారంలో ముందుకు సాగారు. అన్ని వర్గాల ప్రజల నుంచి కెసిఆర్ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు విశేష ఆదరణ లభిస్తోందని అన్నారు. ఏ ఇంటికి పోయిన కెసిఆర్ మాకు సాయం అందిస్తున్నాడు ఆయన్ను మర్చిపోం,ఓటు రూపంలో ఆయన రుణం తీర్చుకుంటామని మాటిస్తున్నా రన్నారు. వృద్ధులు అయితే మాకు కేసిఆర్ పెద్ద కొడుకు లెక్క ఆసరైతుండు ఆయనకే మా ఓటు అంటూ ఎంతో ప్రేమతో దీవిస్తున్నారని అన్నారు. రాజ గోపాల్ రెడ్డిని ప్రజలు నమ్మడం లేదని, ఎవరెన్ని కుయుక్తులు పన్నినా టిఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. ప్రచార సందర్భంగా కల్లు గీత కార్మికులు(గౌడ సంఘం) ప్రతినిధులు స్వచ్ఛందంగా టిఆర్ఎస్ మద్దతు తెలిపారు. మంత్రి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కల్లు గీత కార్మికులు ఆర్థికంగా బలపడేందుకు అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ వార్డు మెంబర్లు, టిఆర్ఎస్వీ నాయకుడు పిల్లలమర్రి సాయి కుమార్,పలువురు నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక ముసుగులో రాజకీయ వ్యాపారమా?

(మొదటి పేజీ తరువాయి)

ఆకర్షిస్తున్నారు. రాజకీయంగా తొందరగా పైకి ఎదగాలని కోరుకొనే దాదాపు ప్రతి రాజకీయ నాకునికి ఒక ఆధ్యాత్మిక గురువు, స్వామిజ్ ఉంటాయడంటే, అతిశయోక్తి కాదేమో? ఆధ్యాత్మికవాదులుగా ప్రచారం చేసుకొన్న అనేక మంది స్వామిజీలు హత్యలు, మానభంగాలు, మనీ లాండరింగ్ లాంటి కేసులలో ఇరుక్కొని కేసులను ఎదుర్కొన్నారు. కొంతమంది జైలుకు వెళ్లారు. అలాంటి వారి ప్రభావం రాజకీయ నాయకులపై, స్థానిక, రాజకీయ నాయకులపై ఎంతో ఉన్న సందర్భాలు వెలుగులోకి వచ్చాయి. కాలానుగుణంగా, ఈ స్వీయ-శైలి గురువులలో కొందరి పేరు మనం ఇంతకు ముందెన్నడూ విని ఉండకపోవచ్చు. వీరు లక్షలాది మంది వెర్రి అభిమానులను కలిగి ఉంటారు నేరం మోపబడతారు. అతని అనుచరులు కుట్ర అని ఆరోపిస్తున్నారు మరియు కొన్నిసార్లు రాష్ట్రానికి వ్యతిరేకంగా ఆయుధాలు కూడా తీసుకుంటారు. గురువు చివరికి జైలుకు కూడా వెళ్ళవచ్చు, కానీ అతని అనుచరులు అతనిని నమ్మడం మాత్రం ఆపరు. ఇదంతా కుట్ర అని నిందిస్తారు. ఇదంతా అరాజకీయ నాయకకుల, వ్యాపార వేత్తల కనుసన్నలలోనే జరుగుతుంది. అమాయకులైన ప్రజలు మాత్రం బలౌతున్నారు.

మునుగోడు ఉప ఎన్నికల హడావిడి లో పిట్టకథలా చొరబడ్డ ఎమ్మెలల కొనుగోలు విషయం రాజకీయాల తేనెతుట్టను కదిలించినట్లయింది. బిజేపి పార్టీ నాయకులు ప్రత్యక్షంగా పాల్గనకున్నా, తెరాస ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి బిజేపి పార్టీకి దగ్గరగా ఉన్న స్వామిజీలను, ఒక వ్యాపారవేత్తను వాడుకొన్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. ఈ స్వామిజీలు, వ్యాపారవేత్త తెరాస వారేనని బిజేపి ఆరోపిస్తుంది. ఈ కథలో ఎన్ని మలుపులున్నా, స్వామిజీలు, బాబాలు ఇటీవలి కాలంలో రాజకీయాలలోనే కాకుండా అనేక విషయాలలో తలదూర్చి, తమ ఆధ్యాత్మిక మార్గాన్ని వీడి ఇతర మార్గాలలో వెళ్ళడం ఆధ్యాత్మిక వాదులను కాలచివేస్తుంది.

ఎమ్మెల్యేల కొనుగోలులో నిందితులుగా ఉన్న రామచంద్ర భారతి, సింహాయాజీ లను రాజకీయ నాయకులు వివిధ సందర్భాలలో కలిసినట్లు, వారి సహాయం పొందినట్లు తెలుస్తుంది. కర్ణాటక రాష్ట్రంలో ఈ పీఠాధిపతుల, మత గురువుల ప్రభావం ఎక్కువగా కనబడుతుంది. ఒకప్పుడు కాంచీకామాకోటి పీఠాధిపతి, ఎన్నికల్లో కాంగ్రెస్ కు అనుకూలంగా వ్యహరించే వాడని ఆరోపణలు ఎదుర్కొన్నారు. అలాగే చంద్ర స్వామి అనే హైప్రోఫైల్ జీవితం గడుపుతూ, పీవీ నరసింహారావు కు, అప్పటి ప్రభుత్వం కూలిపోకుండా ఉండడానికి సహాయం చేశాడానే ఆరోపణలు ఎదుర్కొన్నాడు. తరువాత ఆయన ఒక వ్యాపారవేత్తకు లక్ష డాలర్లు ఎగ్గొట్టడానే కేసులో, మనీ లాండరింగ్ కేసులో ఇరుక్కొని జైలు కెళ్లడం అందరికీ తెలుసు.

కొంతకాలం క్రితం హత్య కేసులో వాంటెడ్‌గా ఉన్న సంత్ రాంపాల్ ఆశ్రమం వెలుపల హర్యానా పోలీసులు పట్టుకున్న పోలీసులు మరియు భక్తుల 'సైన్యం' మధ్య దేశం ప్రతిష్టంభనను చూసినప్పుడు 'బాబాల' వింత ప్రపంచం జనానికి తెలిసింది. సచ్చా సౌదా విభాగానికి చెందిన వివాదాస్పద డేరా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ ఇద్దరు మహిళా శిష్యులపై అత్యాచారం మరియు లైంగిక దోపిడీకి పాల్పడినట్లు సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం irava అతని మద్దతుదారులు జరిపిన దహనం మరియు హింస కనీసం 32 మంది ప్రాణాలు కోల్పోయింది మరియు 350 మందికి పైగా గాయపడ్డారు. ప్రేమానంద, ఆశారాం బాపు ఆశారాం కుమారుడు నారాయణన్ సాయి, స్వామి అమఅత చైతన్య, స్వామి సదాచారి, పరమహంస నిత్యానంద, ఇచ్ఛాధారి సంత్ స్వామి భీమానంద్ లాంటి వారెందరో ఉన్నారు. మోసం, చేతబడి, మోసం, అపహరణ, తప్పుడు నిర్బంధం, నేరపూరిత బెదిరింపులు, అత్యాచారం లాంటి మరెన్నో ఆరోపణలు ఎదుర్కొంటున్నవారెందరో ఉన్నారు. కొందరిపై ఇంకా కేసులు నడుస్తున్నాయి. ఆశారాం కేసులో చాలా మంది సాక్షులు హత్యకు గురైన సంగతి తెలిసిందే.

తరచుగా బాబాలు తమ అనుచరుల బాధలను నయం చేయడానికి సూపర్ లేదా అద్భుత శక్తులను క్లెయిమ్ చేస్తారు. వాని రి భక్తుల, నమ్మిన వారి సమస్యలను పరిష్కరించడానికి వారి సలహాలు మరియు సూచనలు విచిత్రంగానూ, అద్భుతంగానూ, హాస్యాస్పదంగానూ ఉంటాయి.

మారిన జీవన విధానంలో ఒత్తడి పెరిగిన మనిషి, తన సమస్యలకు వెంటనే పరిష్కారం దొడ్డిదారిన దొరకలని ఆశిస్తూ, ఇలాంటి మోసాగాళ్ల వలలో చిక్కుకొంటున్నారు. ఇటీవలి కాలంలో సంప్రదాయం పరిశ్రమగా రూపాంతరం చెందినట్లు కనిపిస్తోంది.

ఆద్యాత్మిక ప్రసంగాలు, పూజలు, యాగాలు, హెూమాల పేర ఒక కొత్త వ్యాపార సామ్రాజ్యయలే ఏర్పడ్డాయి. అలాంటి వారిని తమ టీఆర్పీ లు పెంచుక్కవడానికి టీవి ఛానళ్ళు కూడా బాగానే వాడుకొంటున్నాయి. కొంత మంది వ్యాపర్యవేత్తలు, ఆధ్యాత్మిక గురువులు తమ స్వంత ఛానళ్ళు కూడా ప్రారంభించారంటే, ఈ వ్యాపారం ఎంత లాభసాటిగా ఉందో అర్థం చేసుకోవచ్చు. మరి కొంతమంది ఇలాంటి ఆడమభరాలు లేకుండా, రాజకీయ నాయకుల ప్రాపకంతో, మధ్యవర్తులుగా మారి, ప్రభుత్వానికీ నాయులకు, వివిధ పార్టీలకు మధ్యవర్తులుగా కూడా పని చేస్తున్నారు.

మనలో మూఢ విశ్వాసాలు ఎక్కువగా ఉన్నాయని అందరికీ తెలుసు. దాన్ని ఆదారంగా చేసుకొని, జ్యోతిషయాలపర్, రంగురాళ్ళ అమ్మకాల పేర జరుగుతున్న వ్యాపారం కొన్ని వేల కోట్లలో ఉంటుందంటే ఆశశచర్యం వేయక మానదు. అమాయకులైన ప్రజల భక్తిని, ఆధ్యాత్మిక విశ్వాసాలను పెట్టుబడిగా పెట్టి, కొంత మంది స్వామిజీలు, బాబాలు, సాధారణంగా, తెలివైన నిర్వాహకులు మరియు తెలివిగల వ్యాపారవేత్తలు మరియు వాణిజ్యం యొక్క ఉపాయాలు బాగా వంటబట్టించుకొని లాభపడుతున్నారు.



### ధాన్యం కొనుగోలు
## కేంద్రాలు ప్రారంభించాలి
### తెలంగాణ రైతు సంఘం ధర్నా

**జనగామ అక్టోబర్ 29 (ప్రజామంటలు):** జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతాంగాన్ని ఆదుకోవాలని కనీసం మద్దతు ధర 3000 రూపాయలు




ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం రఘునాథపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్.ఐ బలరాం కి అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమం అనంతరం జిల్లా కమిటీ సభ్యులు కాసాని పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ మాట్లాడారు. ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, తెలంగాణ రైతు సంఘం మండల నాయకులుకాసాని రమేష్, ఆవుల రాజా రత్న రెడ్డి, చింతల రాములు, పులిగిల్లా రాజు, తుటి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రాథమికోన్నత పాఠశాలకు
## వాటర్ ట్యాంక్ వితరణ

**జనగామ అక్టోబర్ 29 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం మాణిక్యపురం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాలకు



పాఠశాల ఎస్ఎంసి వైస్ చైర్ పర్సన్ వట్టి పెల్లి మమత 500 లీటర్ల వాటర్ ట్యాంక్ వితరణ చేశారు. సుమారు 70 మంది విద్యార్థులకు ప్రతిరోజు నీటిని వినియోగించుకోవటానికి వీలుగా సుమారు 5,500 రూపాయల విలువ చేసే వాటర్ టాంక్, పైపులు, ట్యాపులను స్థానిక హెచ్ఎం వెంకట్ రాజు, ఎస్ఎంసి చైర్ పర్సన్ గంగుల అబ్బులు విద్యార్థుల సమక్షంలో అందజేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులు హెచ్.ఎం. చైర్ పర్సన్ అబ్బులు మమతకు కృతజ్ఞతలు తెలిపారు.



రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ ,భారత్ జూడో యాత్రలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాలో మన్యంకొండ గ్రామంలో సభా వేదికపై జనగామ జిల్లా కళాకారులు సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు, సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల ఎంపిటిసి గుగ్గిల నర్సయ్య బృందంచే ఆటపాటలతో ధూంధాం.

### కెవిపిఎస్ జిల్లా స్థాయి
## సామాజిక శిక్షణ తరగతులు

**జనగామ అక్టోబర్ 29 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో కేవీపీఎస్ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం బొట్ల ఏలేంద్ర అధ్యక్షతన ముఖ్య కార్యకర్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత హాజరై మాట్లాడుతూ.... కేవీపీఎస్ 1998



అక్టోబర్ 2న కెవిపిఎస్ ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన అనే నినాదంతో ఏర్పడింది నాటి నుండి నేటి వరకు దళితుల పక్షాన బహుజనుల పక్షాన నిలబడి అనేక పోరాటాలు చేసింది దళిత అభివృద్ధి కోసం అనేక పోరాటాలు చేసి సైకిల్ యాత్రలు అదేవిధంగా ప్రజలను సమీకరణ చేసి అనేక పోరాటాలు నిర్వహించి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం దళితుల స్మశాన వాటిక కోసం 1235 జీవో ప్రకారం రెండెకరా లు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ అలాగే కులాంతర వివాహాలు చేసుకున్న వారికి 50 వేల నుండి 250000 వచ్చేవరకు పోరాడి సాధించిందని ఉన్నారు. సామాజిక శిక్షణా తరగతులు జనగామ జిల్లా కేంద్రంలో నవంబర్ 25 26న నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వేముల మౌనిక, మందారం భార్గవి, సుంచు ప్రభావతి, బిట్ల లక్ష్మి, బత్తుల మరియమ్మ, బొల్లం సారమ్మ, మారబోయిన లక్ష్మి, దేవేంద్ర, ఉపేంద్ర, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### నియోజకవర్గ సమస్యలే కాదు
## రాష్ట్ర ప్రజల అందరి తరపున అసెంబ్లీలో నా గొంతు వినిపించాను

**సిపిఐ మాజీ శాసన సభ పక్ష నేత చాడ వెంకటరెడ్డి**

**హుస్నాబాద్ అక్టోబర్ 29 (ప్రజామంటలు):** నిత్యం ప్రజల అభ్యున్నతికై పరితపిస్తూ నిర్విరామ ప్రజా పోరాటాలకు ప్రజలను సమాయుక్తం చేయడం నా కర్తవ్యం అని భావించానని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు శాసన సభలో సిపిఐ పక్ష నేత చాడ వెంకటరెడ్డి అన్నారు. శనివారం గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణం,అందులో జరిగిన అవినీతి పై టిఆర్ఎస్ ప్రభుత్వం పనితీరుపై కూడా ఆందోళన చెపట్టారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు పని కల్పించి అందుకున్న మని ఆయన అన్నారు. అన్యాక్రాంతం అవుతున్న, అటవి, బంజరు, దేవాదయ, వక్ఫ్, ప్రభుత్వ భూములను కాపాడేందుకు అనేక ప్రజా ఉద్యమాలు చేసామని చేనేత, పంచవృత్తిదారు అసంఘటిత కార్మికులు




నాడు హుస్నాబాద్ పట్టణంలోని శ్రీరాజ్య లక్ష్మి కన్వెన్షన్ హాల్లో జరిగిన శాసనసభ సభలో ప్రజల పక్షాన నా పోరాటం అనే పుస్తకం గత నేల తెలంగాణ అసెంబ్లీ హాల్లో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి,శాసన మండలి చైర్మన్ గుత్తె సుఖేందర్ రెడ్డి సమక్షంలో విడుదలైన సందర్భంగా పుస్తకం సమీక్ష సమావేశం స్ఫూర్తి సంస్థ అధ్యక్షులు పందిల్ల శంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న చాడ వెంకటరెడ్డి ప్రసంగిస్తూ ఇందూర్తి నియోజకవర్గంలో త్రాగునీరు, సాగునీరు,పిఆర్ రోడ్డును ఆర్ అండ్ బి కి మార్పించి రోడ్లు మరమత్తులు,కొత్త రోడ్లు మంజూరు, కోహెడ, చిగురుమామిడి ఇంటర్ మీడియట్ కాలేజీలు, హుస్నాబాద్ డిగ్రీ కళాశాల, పోస్టు మార్టం, ఆర్టిసి డిపో అభివృద్ధి, దుకాణములు కాంప్లెక్స్ నిర్మాణం మెతలేక కోతకేల్లే పశుల గొస తీర్చుటకు గడ్డి కేంద్రాలు ఏర్పాటు చేశారు. నిరుపేద కుటుంబాలకు బస్ డిపో దగ్గర, కరీంనగర్ రోడ్ లో, కొమటి రాజా వీరు కాలనీలో 400 కుటుంబాలకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ, ఐఎవై పథకం కింద పక్క ఇండ్లు, గండిపెల్లి, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు సహాయం అందించడంలో అగ్రగామిగా నిలిచామని చాడ వెంకటరెడ్డి అన్నారు. ప్రజల కొసం నిరంతరం కృషి చేస్తామని పేదల ప్రజల కొసం నా గొంతు వినిపిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వైస్ చైర్మన్ అయిలేని అనిత, కవి అన్నవరం దేవేందర్, మాజీ ఎంపిపి ఆకుల వెంకట్, చిగురుమామిడి మాజీ జెడ్పిటిసి అందే స్వామి, మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్, మాజీ సర్పంచ్ కేడం లింగమూర్తి, సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, న్యాయవాది బద్దిపడగ రాజారెడ్డి, చిత్తారి రవిందర్, భీర్ పూర్ ఎంపిడిఓ కరివేద మల్లారెడ్డి, న్యాయం సలహాదారులు జనగాం రాం కిషన్ రావు, కౌన్సిలర్ కొంకట నళినిదేవి, వల్లపు రాజు, కొత్తపెల్లి అశొక్, లోక్ సత్తా జిల్లా కన్వీనర్ మల్కిరెడ్డి మెహన్ రెడ్డి, స్ఫూర్తి సంస్థ సభ్యులు అనగోని తిరుపతయ్య, నోముల చంద్రారెడ్డి, పబ్బ సాంబమూర్తి, గాజుల మెహన్, పోతారం రాములు, ఉప్పరపెల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

### చదువుతో పాటు దాతృత్వం,
## సంస్కారం అలవర్చుకోవాలి

- **ఆర్డీఓ మాధురి, స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యులు కాసుగంటి లక్ష్మణ్ కుమార్**

**జగిత్యాల అక్టోబర్ 29 (ప్రజామంటలు):** విద్యార్థులు చదువుతో పాటు దాతృత్వం, సంస్కారం అలవర్చుకోవాలని ఆర్డీఓ శ్రీమతి ఆర్డీ మాధురి, స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యులు కాసుగంటి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కాసుగంటి ఫ్యామిలీ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యులు కాసుగంటి లక్ష్మణ్ కుమార్ నిర్వహణలో బిఎస్సీ, బికాం, బిఏ విభాగాలలో 2020-21 లో ప్రథమ స్థానంలో మార్కులు సాధించిన జగిత్యాల శ్రీ కాసుగంటి నారాయణరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముగ్గురు విద్యార్థులకు రు.50 వేల చొప్పున, మరో ఇద్దరు విద్యార్థులకు రు. 10 వేల చొప్పున ప్రోత్సాహక నగదు బహుమతులందజేసే కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా. అరిగెల అశోక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారిణి ఆర్డీ మాధురి, కాసుగంటి ఫ్యామిలీ ట్రస్ట్ నిర్వాహకులు, స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యులు కాసుగంటి లక్ష్మణ్ కుమార్,కళాశాల అలుమ్ని సభ్యుడు సిరిసిల్ల శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ కరుణాకర్, అధ్యాపకబృందం ఎలిజబెత్ రాణి, డా. రవికుమార్, వేణు తదితర అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటైన సమావేశంలో విద్యార్థులకు నగదు బహుమతులందజేసిన అనంతరం ఆర్డీఓ శ్రీమతి మాధురి మాట్లాడుతూ...శ్రీ కాసుగంటి నారాయణరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 33.6 ఎకరాల భూమిని దానమిచ్చిన కాసుగంటి కుటుంబ సభ్యులకు, కార్యక్రమం నిర్వాహకులు కాసుగంటి లక్ష్మణ్ కుమార్ కు పేరు పేరునా ధన్యవాదాలు చెబుతున్నామన్నారు. కళాశాల కు భూమినందించడమే గాకుండా, కళాశాల అభివృద్ధిలో భాగస్వాములవుతూ, కళాశాలపట్ల ప్రజల్లో అవగాహన పెంచేవిధంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు రు.50 వేల చొప్పున నగదు బహుమతులందజేయడం గొప్ప దాతృత్వమన్నారు. కాసుగంటి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ....చదువుతో పాటు దాతృత్వం, సంస్కారం




అలవర్చుకోవాలనీ విద్యార్థులు మరింత ఉత్సాహంతో చదివి సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలన్న లక్ష్యంతోనే రు. 50 వేల నగదు బహుమతులను ప్రతి సంవత్సరం కాసుగంటి ఫ్యామిలీ ట్రస్ట్ అందిస్తుందన్నారు. గత మూడు సంవత్సరాలుగా తామందిస్తున్న నగదు ప్రోత్సాహం విద్యార్థులలో పోటీతత్వం పెరిగేలా ఉపయోగపడడంతో పాటు ఉన్నత లక్ష్యం వైపు వెళ్లగలరన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

## బీసీలంటే ఇంత నిర్లక్ష్యమా!

- **కేంద్రానివి కపటపు మాటలు, అబద్దపు చేష్టలు**
- **ప్రధాని మోడికి తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ బహిరంగ లేఖ**

**హైదరాబాద్ అక్టోబర్ 29 (ప్రజా మంటలు):** శాస్త్రీయంగా చేపట్టిన సామాజిక ఆర్థిక కులగణన (ఎస్.ఈ.సి.సి 2011) వివరాలు తప్పులమయం అని తేల్చి బహిర్గతం చేయకపోవడం మీ ప్రభుత్వ రాజకీయ విజ్ఞత అంటారా? అని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ప్రధాని మోడికి రాసిన బహిరంగ లేఖలో విమర్శించారు ఈ లేఖలో "కమలం" రీతి - కుటిల నీతి. 40 లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు వెయ్యి కోట్లలోపే కేటాయింపులు ఇది సముద్రంలో కాకి రెట్టంత కాదా? కుల గణనకై వెచ్చించిన 5వేల కోట్ల బడ్జెట్



బూడిద పాలు చేసిన ఘనత మీదే. కుల గణన చేస్తామని ప్రకటించి చేయబోమని తిరిగి ప్రకటించడం బీసీలను దగా చేయడం కాదా? అని ప్రశ్నించారు. రాజ్యాంగ బద్ధ బీసీ కమిషన్‌కు నెలల తరబడిగా ఛైర్మన్, సభ్యులను నియమించక పోవడం బీసీల పట్ల మీ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం కాదా? "ఓబీసీ పార్లమెంటరీ స్థాయి సంఘం" కుల గణన చేపట్టాలని సిఫారసు చేసినా బుట్టదాఖలు చేయడం మీ ద్వంద్వ నీతికాదా? మోదీ ప్రభుత్వంలో సబ్‌కా వికాస్ డొల్ల సబ్‌కా వినాశే పచ్చి నిజం కాదా? మీ వైఖరితో రాష్ట్రాలలోని స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు గల్లంతవుతున్న మాట వాస్తవం కాదా? సబ్‌కాసాత్ సబ్‌కా వికాస్ సబ్ కా విశ్వాస్ నినాదాలతో ప్రజలను మభ్యపెట్టడం తప్ప నరేంద్ర మోది ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు ఏమి లేదని, ప్రధానంగా బీసీలను, వారి అభివృద్ధిని గాలికి వదిలేసి, గొప్పలు చెప్పుకోవడం విచారకరమని రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్‌రావు అభిప్రాయ పడ్డారు. ఈ మేరకు ఆయన ప్రధాన మంత్రి మోదికి బహిరంగ లేఖ రాశారు. అనేక ప్రశ్నలను సంధించారు. సాధికారికంగా ప్రస్తావించారు. తీవ్ర అసహనానికి లోన్కె తాను ఈ లేఖను రాస్తున్నట్లు వివరించారు.

## క్రీడలలో రాణిస్తున్న న్యూ క్రియేషన్ విద్యార్థులు

**జనగామ అక్టోబర్ 29 (ప్రజామంటలు):** హనుమకొండలో ఈ నెల 22 , 23 తేదీల్లో నిర్వహించిన 8 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో న్యూ క్రియేషన్ స్కూల్ విద్యార్థులు కు చెందిన క్రీడాకారులు ప్రతిభ కనబర్చి పతకాలు



సాధించారు. జూనియర్స్ విభాగంలో షాట్ పుట్ లో సాత్విక్, శ్రేయాస్ కాంస్య పతకాలు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కిరణ్మయి శనివారం విజేతల సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతూ.... తమ పాఠశాల విద్యార్థుల సంపూర్ణ విద్య కృషికి ఈ ఫలితాలు నిదర్శనమని తెలిపారు. స్పోర్ట్స్ కోచ్ రంజిత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పిఆర్ఓ చంద్రశేఖర్, పిఈటి సత్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజేతలను అభినందించారు.

### నేడే నిజామాబాద్ జిల్లా
## మేదరి సంఘం ఎన్నికలు

**జగిత్యాల అక్టోబర్ 29 (ప్రజామంటలు):** నేడు అక్టోబర్ 30 నిజామాబాద్ జిల్లా మేదరి సంఘం ఎన్నికలు నిజామాబాద్ లో జరుగుతాయని మేదరి సంఘం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి పులి రాజన్న ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ లోని అంబేద్కర్ భవన్ ఖలీల్వాడిలో ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికలు ప్రత్యక్షంగా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కోశాధికారి మరియు ప్రచార కార్యదర్శి పదవులకు జరుగుతాయని పులి రాజన్న వివరించారు. ఈ ఎన్నికలకు గాను రాష్ట్ర ఎన్నికల అధికారులు గా సైబకుమార్ మధిర నాగరాజులు వ్యవహరిస్తారు. అలాగే రాష్ట్ర ఎన్నికల పరిశీలకులుగా తుమ్మల శ్రీనివాస్ సూరినేని కిషన్ వ్యవహరిస్తారని పులి రాజన్న తెలిపారు. ఎన్నికలలో మండలాలలోని జిల్లా కౌన్సిల్ సభ్యులు హాజరుకావాలని వారు పోటీ చేయవచ్చు మరి ఓటు వేశారా కలిగి ఉంటారని పులి రాజన్న తమ ప్రకటనలో తెలిపారు. ఎన్నికలు ప్రజాస్వామ్యుతంగా ప్రశాంతంగా జరిగేలా మేదరి కుల బాంధవులు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

### ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు
## చివరి తేదీ నవంబర్ 10

గొల్లపల్లి అక్టోబర్ 29 (ప్రజామంటలు): ఓపెన్ టెన్త్ ఇంటర్ ప్రవేశాలకు నవంబర్ 10వ ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి, ఒకే సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకోవడానికి ప్రవేశాలకు నవంబర్ 10వ తేదీ చివరి అవకాశం గొల్లపల్లి ప్రభుత్వ కాలేజీ ప్రిన్సిపల్ ఏనుగుల మల్లయ్య కాలేజీ కోఆర్డినేటర్ నల్లబెల్లి తిరుపతిరెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని చదువు మధ్యలో మానేసిన వారు, గృహిణులు, చిరు ఉద్యోగులు, వ్యాపారులు తమ తమ పనులు కొనసాగించుకుంటూ తీరిక వేళల్లో ఇంటి వద్దనే చదువుకుంటూ ఉన్నత చదువులు కొనసాగించే అవకాశం ఉందని అన్నారు. వివరాలకు గొల్లపల్లి కళాశాల టాస్ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ నల్లబెల్లి తిరుపతిరెడ్డి సెల్ నెంబర్ 9948059862,9440950876 సంప్రదించాలని లేదా గొల్లపల్లి ప్రభుత్వ కళాశాల కార్యాలయంలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ ఏనుగుల మల్లయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

### బాలికల ఆవాసంలో
## "సిస్టర్ నివేదిత" జన్మదినం

**జగిత్యాల అక్టోబర్ 29 (ప్రజామంటలు):** సామాజిక సమరసతా వేదిక జగిత్యాల జిల్లా అధ్వర్యములో జగిత్యాల పట్టణంలోని బాలికల ఆవాసంలో సిస్టర్ నివేదిత



జన్మదినాన్ని పురస్కరించుకుని ఆమే పుట్టినరోజు వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సా.స.వే జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్ ఆమే భారతదేశానికి చేసిన సేవలను,మహిళలకు విద్యావకాశాలను కల్పించటంలో చేసిన కృషిని విద్యార్థినులకు వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో అద్యక్షులు కనికరం లచ్చన్న, ప్రదాన కార్యదర్శి గడ్డమీది గంగాధర్, కార్యదర్శి సోమిరెడ్డి భూమారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయినులు, విద్యార్థిని లు పాల్గొన్నారు.

### ఎల్కతుర్తి మండల్ యూత్
## ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**ఎల్కతుర్తి అక్టోబర్ 29 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల యూత్ ఆధ్వర్యంలో కాజీపేటలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి యూత్ అందరూ మేము సైతం




అంటూ పోలీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరానికి తరలి వెళ్లారు. రక్తదానమే ప్రధానమని ఎలుకతుర్తి సీ.ఐ. శ్రీనివాస్ ఎస్సై పరమేష్ కొనియాడారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా కాజీపేట ఏసీపీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు కాజీపేట లోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఎల్కతుర్తి యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ.... రక్తదానం చేసిన వారిని అభినందించారు.

## అంకూర్ సీడ్స్ పత్తిపంట క్షేత్ర ప్రదర్శన

**జనగామ అక్టోబర్ 29 (ప్రజామంటలు):** జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రంలో శనివారం అంకూర్ సీడ్స్ వారి పత్తి పంట వెరైటీ అనిష్ బిజీ 2 పంట క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన కార్యక్రమంకు ముఖ్య అతిధులుగా



ఎంపీటీసీ పేర్ని ఉష-రవి లు హాజరయ్యారు.ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ.... అంకూర్ బిజీ 2 రకం పత్తి పంట ఏపుగా పెరిగి, చెట్టుకు 60 నుండి 80 వరకు కాయలు వస్తాయని,అన్ని రకాల తెగుళ్లను తట్టుకొని అధిక దిగుబడిని ఇస్తుంది అన్నారు. అంకూర్ సీడ్స్ వారి అనిష్ బిజీ 2 వేసిన రైతు పేర్ని రాజు హర్షం వ్యక్తం చేశాడు. ఒక్క ఎకరాకు 12 నుండి 14 క్వింటాలు దిగుబడి వరకు వస్తుందన్నాడు. ఈ పంటను చూసిన రైతులు ఈ రకం ఏపుగా పెరిగి పచ్చగా ఉంది, కాయ సైజు లావుగా ఉన్నది అని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం రైతును అంకూర్ కంపెనీ ప్రతినిధులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమీప గ్రామాల రైతులు పాల్గొన్నారు.



జనగామ పట్టణం 27వ వార్డులో గల కూరగాయల మార్కెట్ బ్యాక్ సైడ్ మెట్ల కోసం ఆ ప్రాంతంలో డ్రైన్ పై స్లాబ్ గురించి వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త మున్సిపల్ కమిషనర్ రజిత కు వివరాలు తెలిపారు. పాల్గొన్న మున్సిపాలిటీ చంద్రమౌళి, సురేష్, ఎర్రం ప్రసాద్.



జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ మండలం చాగల్లు లో మన ఊరు మన బడి కార్యక్రమం కింద చేపట్టిన పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

## టిజివిపి ఆధ్వర్యంలో ఏకశిల డిగ్రీ కళాశాల నూతన కమిటీ

**జనగామ అక్టోబర్ 29 (ప్రజామంటలు):** తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక ఏకశిల డిగ్రీ కళాశాలలో నూతన కమిటీని ఏకగ్రీవంగా



ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిజివిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల సురేష్, జిల్లా అధ్యక్షులు గన్ను కార్తీక్, జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగ కౌశిక్, పట్టణ అధ్యక్షులు వెంపటి అజయ్, పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. నూతన కళాశాల టిజివిపి అధ్యక్షుడిగా లిఖిత, కళాశాల మహిళా అధ్యక్షురాలిగా సోనియా, కళాశాల కార్యదర్శి ఉపాధ్యక్షులుగా మరియు కార్యవర్గ సభ్యులుగా ఉదయ్ కుమార్ రాజు, అదిల్, విజయ్, సౌందర్య, మాధురి, నవ్య, దివ్య లను ఎన్నుకున్నారు.

## భోలక్ పూర్ కృష్ణవేణి స్కూల్‌లో బొమ్మల కొలువు వేడుకలు

**సికింద్రాబాద్ అక్టోబర్ 29 ( ప్రజామంటలు):** దీపావళి పండుగ వేడుకలను పురస్కరించుకొని భోలక్ పూర్ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో శనివారం బొమ్మల కొలువు వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులందరూ సాంప్రదాయ దుస్తులతో బొమ్మల కొలువును అమర్చి, పాటలు పాడుతూ, చక్కటి




అభినయంతో నృత్యాలు చేశారు. అలాగే టపాకాయలు కాల్చుతూ, ఉత్సాహంగా తల్లిదండ్రులు కూడ వేడుకల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ డా.మంచాల శ్రీనివాసులు మాట్లాడుతూ...చిన్నారుల్లో మన సంస్కృతి, సాంప్రదాయలను నేర్పే విధంగా అన్ని పండుగలను స్కూల్ లో క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామన్నారు. వేడుకల కార్యక్రమంలో విజయ్, జ్యోతి, సంపూర్ణ, నాగమల్లేశ్వరీ, వీరేష్, బుజ్జి ప్రసాద్, ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

## నర్సింగాపూర్ డంప్ యార్డ్ వద్ద మెప్మా రిసోర్స్ పర్సన్‌లకి అవగాహన కార్యక్రమం

**జగిత్యాల అక్టోబర్ 29 (ప్రజామంటలు):** స్వచ్ భారత్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో తడి చెత్త, పొడి చెత్త వేరు చెయ్యడం తడి చెత్తతో ఎరువును తయారు చేసి హరిత హారం వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి ఇవ్వడం వాహనాలు ద్వారా రవాణా చేసి ఎరువు తయారు కేంద్రానికి తరలించి శాస్త్రీయ పద్ధతి ద్వారా ఎరువు తయారు చేసి హరిత హారం మొక్కలకు



మొక్కలకు వినియోగించడం డిఆర్సిసి, ఎఫ్ఎస్టిపి నిర్వహణ తదితర అంశాలపై మెప్మా రిసోర్స్ పర్సన్స్ కి డంప్ యార్డ్ కి తీసుకెళ్లి అవగాహన కార్యక్రమం నిర్వహించిన చైర్పర్సన్ డా. భోగ శ్రావణి. చైర్పర్సన్ మాట్లాడుతూ.... ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని పట్టణ ప్రజలకి పిలుపునిచ్చారు.పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరు పురపాలక సంఘము నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు.పట్టణ ప్రగతి నిధులతో పారిశుధ్య కార్యక్రమాలలో మొదటి ప్రాధాన్యత ఇచ్చి వాహనాలు కొనుగోలు చేసి ఎప్పటికప్పుడు పట్టణాన్ని పారిశుధ్య పట్టణంగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తున్నామన్నారు. అంతే కాకుండా పట్టణం పరిశుభ్రంగా ఉంచుటకు చర్యలు గైకొంటున్నామని తెలియజేసారు. పొడి చెత్త వేరు చేయుటకు షెడ్ ని నిర్మించి మహిళ సంఘాల ద్వారా నిర్వహిస్తున్నామని అది విజయవంతంగా నడుస్తున్నదని ఎరువు తయారు చేయు కేంద్రములకి రిసోర్స్ పర్సన్ లు తీసుకెళ్లి తడి చెత్త వినియోగించుకోగలమని రిసోర్స్ పర్సన్ లు తమ తమ వార్డులలో మహిళ సంఘము సభ్యులకు అవగాహన కల్పించి తడి చెత్తని పొడి చెత్త ని వేరుగా పురపాలక సంఘము వాహనాలకు అప్పజెప్పుటకి మరియు వారి ఇంట్లోనే హోమ్ కంపోస్టు విధానాలని అవలంబిస్తూ తడి చెత్తని ఎరువుగా మార్చే పద్ధతిని వారికి తెలియజేయాలని సూచనలు జారీ చేశారు. మున్సిపల్ శాఖ మాత్యులు కెటిఆర్ మరియు శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ సహకారంతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపినారు. రానున్న రోజులలో తడి చెత్తతో ఎరువు తయారు చేసి విక్రయిస్తామని తద్వారా మున్సిపల్ కి ఆదాయం కాగలదని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జి. గంగాధర్, మెప్మా ఏఓ శ్రీనివాస్ గౌడ్, శనిటరీ ఇన్స్పెక్టర్ ఎల్లం, ఏఈ శరన్ తేజ, ఈఈ శ్రీకాంత్, చెందు, పారిశుధ్య జవాన్ లు, మెప్మా టిఎంసి రజిత, డిఎంసి సునీత, సిఓ లు, రిసోర్స్ పర్సన్స్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో వైభవంగా నాగుల చవితి

(రామ కిష్టయ్య సంగన భట్ల)

**ధర్మపురి అక్టోబర్ 29 (ప్రజామంటలు):** సనాతన సాంప్రదాయాల సిరియైన ధర్మపురి క్షేత్రంలో కార్తీక శుద్ధ చవితి పర్వ దినాన్ని పురస్కరించుకుని శనివారం నాగుల చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్షేత్ర పరం పరానుగత ఆచరణలో భాగంగా వివిధ ప్రదేశాలలో నాగదేవతలను, ఇష్ట కామ్య సాఫల్యానికై పూజించారు. శ్రీరామలింగేశ్వర ఆలయం లోని ప్రతిష్ఠిత నాగ దేవతకు ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశ శర్మ మార్గదర్శకత్వంలో, అర్చకులు దేవళ్ళ విశ్వనాథ శర్మ, వేద పండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మల ఆధ్వర్యంలో, ఉదయం కల్పోక్త, పురుష సూక్త, శ్రీసూక్త, సర్పసూక్త యుక్త శోడ షోపచార పూజలు, గోక్షీరాభిషేకాది కార్యక్రమాలను సనాతన సాంప్రదాయాచరణలో భాగంగా నిర్వహించారు. ఈఓ శ్రీనివాస్ దర్శకత్వంలో సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, దేవస్థాన పునరుద్ధరణ కమిటీ చైర్మన్ రామయ్య సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు.ప్రధానంగా క్షేత్రస్థ పంచాయతి కార్యాలయ పరిసర ప్రాంతంలోని నంది విగ్రహ సమీపస్థ నాగేంద్రాలు యంలో సర్పారిష్ట శాంతి, లోక కళ్యాణార్థం వేదవిదులు కలశ, గణపతి పూజ, పుణ్యాహ వాచనం, రుత్విక్ వరణం, ప్రతిమా శోధనం, సర్పసూక్త నవకుల నాగదేవతల పూజ, రుద్రాభి షేకాది ప్రత్యేక పూజాదులను నిర్వ హించారు. క్షేత్రంలోని వివిధ వాడల లోగల శివ పంచాయతనాలలో, నిరా హార యుక్తంగా, సాంప్రదాయ పద్ధతిలో శ్వేత వస్త్రధారిణులైన ముత్తయి దువలు అకాల మృత్యు నివారణార్థం, సంతానార్థం మరియు సంతాన క్షేమార్థం భక్తి



శ్రద్ధలతో పూజలు జరిపి, ప్రత్యేక ప్రార్థనలు గావించి, చలిమిడి, వడపప్పు, నువ్వుల పిండి, పండ్లు, పాలాది నైవేద్యాలను సమర్పించుకున్నారు. క్షేత్ర శివారులలోగల పుట్టలలో పాలు పోసి, నాగ దేవతలకు కైమోడ్పులిడి ప్రార్థనలు చేశారు. అశేష మహిళలు ఈకార్యక్రమాలలో గోత్రనామయుక్త పూజాదులలో భాగస్వాములు అయినారు.

## బాపూ నగర్ బస్తీ స్థలాన్ని కాపాడుతాం

● మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి

**సికింద్రాబాద్ అక్టోబర్ 29 (ప్రజామంటలు):** వివాదస్పద సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని బాపూనగర్ బస్తీ లోని 400 పై చిలుకు గజాల స్థలాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడుతామని మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మర్రి శశిధర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ వివాద స్పద స్థలంలో గతంలో కోర్టులో కేసులు నడిచాయని, అయితే ఈ కేసులు వేసిన వ్యక్తులు కొద్ది రోజుల్లోనే ఆ కేసులను ఉపసంహారించుకున్నారన్నారు. అయితే వీరు కేసు ఎందుకు వేశారో, తిరిగి ఎందుకు ఉపసంహారించుకున్నారో వారికే తెలియాలని అన్నారు. దాంతో కోర్టు కేసును ఎక్స్ పార్టీ చేసిందని, దీంతో తాము కోర్టులో కేసు గెలిచామని చూపిస్తూ, భూ ఆక్రమణ దారులు జీ.హెచ్.ఎమ్.సీ నుంచి నిర్మాణ అనుమతులు పొందారన్నారు. అయితే తాము బస్తీ కాంగ్రెస్ నాయకులతో కలసి తెలంగాణ హౌసింగ్ బోర్డు ఎండీకి స్థలానికి సంబందించిన కొన్ని కీలక పత్రాలను అందచేయడంతో అధికారులు తిరిగి కోర్టులో తమ వాదనలు మరింత గట్టిగా వినిపించడంతో ఇప్పుడు ఈ కేసు విచారణ తుది దశకు చేరిందన్నారు. నవంబర్ 1వ తేదికి జడ్జిమెంట్ ను కోర్టు రిజర్వ్ చేయడంతో గతంలో కోర్టులో వివాదస్పద స్థలానికి కేసులు వేసిన వారు బస్తీ ప్రయోజనాల కోసం పోరాడుతున్నామని చూపుతూ నామా మాత్రపుపోరాటాలు చేసిన వారికి జడ్జిమెంట్ బెంగ పట్టుకుందని విమర్శించారు. తీర్పు ప్రైవేట్ వ్యక్తులకు వ్యతిరేకంగా వస్తే ఆ స్థలాన్ని తమ బస్తీకే చెందేలా చూడాలంటూ మంత్రుల దగ్గరకు పరుగులు తీస్తున్నారని పేర్కొన్నారు. ఇన్ని రోజులు సైలెంట్ గా ఉండి ఇప్పుడే నాయకులు



పరుగులు పెడుతుండటం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బస్తీ కాంగ్రెస్ నాయకులతో కలసి బస్తీ కి సంబదించిన స్థలాన్ని కాపాడుతామని మర్రిశశిధర్ రెడ్డి పేర్కొన్నారు.

## కస్తూర్బా స్కూల్‌ను సందర్శించిన మంత్రి ఎర్రబెల్లి

**జనగామ అక్టోబర్ 29 (ప్రజామంటలు):** జనగామ జిల్లా దేవరుప్పుల కస్తూర్బా స్కూల్ ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శనివారం సందర్శించారు. మంత్రి జనగామ జిల్లా కలెక్టర్ శివ లింగయ్య, ఆర్డీఓ, సంబంధిత అధికారులతో కలిసి స్కూల్, ఆవరణ, పరిసరాలు, వంట గది, భోజన హాల్ లను పరిశీలించారు. అనంతరం ఆ స్కూల్ విద్యార్థినిలు, ఉపాధ్యాయులు, సిబ్బంది తో వేర్వేరుగా సమావేశమై అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. సిబ్బంది ఆలస్యంగా వస్తున్నారని, సాయంత్రం 5 గంటలకల్లా వండి వెళ్ళి పోతున్నారని, తామే వడ్డించుకుంటున్నమని మంత్రి కి విద్యార్థులు ఫిర్యాదు చేశారు. అన్నంలో బల్లి రావడంపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అస్వస్థతకు గురైన విద్యార్థినులు ఆరోగ్యంగా ఉన్నారని, ఏమైనా ప్రమాదం జరిగి ఉంటే పర్యవసానాలు ఏంటో తెలుసా? అని నిలదీశారు. విచారణ చేపట్టాలని, దోషులుగా తేలిన వాళ్ళ పై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఆదేశాలు జారి చేసారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్త పడాలని అధికారులకు మంత్రి ఆదేశించారు.దేవరుప్పుల ఘటన నేపథ్యంలో మిగతా అన్ని



స్కూల్స్, హాస్టల్స్ లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. వంట మనుషులు, ఏజన్సీ ల కు తగు సూచనలు ఇచ్చి, గట్టి చర్యలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా పర్యవేక్షణ ఉండాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారి చేశారు.

## వీరభద్ర స్వామిని దర్శించుకున్న డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్

**భీమదేవరపల్లి అక్టోబర్ 29 (ప్రజామంటలు):** ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధి చెందిన కొత్తకొండ వీరభద్ర స్వామిని వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్



ప్రాసిక్యూషన్ మోకిళ్ల సత్యనారాయణ గౌడ్ దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనం చేసి ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట ముల్కనూర్ పోలీస్ సిబ్బంది నాగేశ్వరరావు, జక్కుల రవి, శ్రీనివాస్ ఉన్నారు. అర్చకులు రాజయ్య, భద్రయ్య, రాంబాబు, శ్రీకాంత్ ఆశీర్వచనం చేశారు.

## మునుగోడులో టిఆర్ఎస్ గెలుపు ఖాయం

ఎన్నికల ప్రచారంలో భీమదేవరపల్లి మండల టిఆర్ఎస్ నాయకులు


**భీమదేవరపల్లి అక్టోబర్ 29 (ప్రజామంటలు):** మునుగోడు ఉప ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీ వెంకటేష్, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్ బాబు,



హనుమకొండ జిల్లా జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ లతో పాటు టిఆర్ఎస్ గెలుపును కాంక్షిస్తూ భీమదేవరపల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, మైనార్టీ రాష్ట్ర నాయకుడు నవాబ్ పాషా, కొప్పూర్ గ్రామం నుండి టిఆర్ఎస్ నాయకులు అంబాల చక్రపాణి, కొమ్ముల నగేష్, గడిపే వీరస్వామి, కొమ్ముల రవీందర్, కొమ్ముల కుమారస్వామి, కొమ్ముల ప్రసాద్, సుంచు రవీందర్, గడిపే రమేష్ తదితరులు ప్రచారం నిర్వహించారు.

## ఎల్కతుర్తిలో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**ఎల్కతుర్తి అక్టోబర్ 29 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని విద్యార్థులందరికీ అవగాహన సదస్సు తెలిపిన ఎస్సై పరమేష్ ఎల్కతుర్తి



మండలంలోని ప్రతి ఒక్క విద్యార్థికి అవగాహన సదస్సు బోధించారు. నేటి బాలలే రేపటి భావితరానికి పునాదులు అని చెప్పి ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకోవాల్సిన చట్టాల గురించి అవగాహన బోధించడం జరిగినది. ఈ కాలంలో జరుగుతున్న నేరాల పట్ల ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకోవాల్సిన విషయాలన్నీ స్టేషన్లో ప్రతి విద్యార్థికి బోధించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.

## బాబు పేట గ్రామవాసి, పొన్నం రవి వ్యక్తి ఆత్మహత్య

**ఎల్కతుర్తి అక్టోబర్ 29 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని రజక సంగం మండల అధ్యక్షుడు చాకలి ఐలమ్మ వారసుడు బావు పేట గ్రామానికి చెందిన పొన్నం రవి అనారోగ్యంతో చాలా రోజులుగా బాధపడుతూ ఆర్థిక స్థోమత లేని వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. బాధితునికి భార్య, కుమారుడు ఉన్నారు. గ్రామస్తులంతా మండలంలోని రజక సంఘాలు మొత్తం కన్నీటి పర్యంతం అయ్యారు.



## మునుగోడులో మల్యాల బిజెపి నాయకుల ప్రచారం

**మల్యాల అక్టోబర్ 29 (ప్రజామంటలు):** మునుగోడులో జరిగే ఉప ఎన్నికలలో భాగంగా మల్యాల మండల భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు శనివారం ప్రచారం చేశారు. మునుగోడు నియోజకవర్గం



నారాయణపూర్ మరియు చౌటుప్పల్ లోని ఇంటింటికి తిరుగుతూ ప్రజల సంక్షేమ కోసం కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వివిధ రకాల పథకాలపై వివరించినట్లు మండల అధ్యక్షులు శ్రావణ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నేరెళ్ళ శ్రావణ్ రెడ్డి, మల్లేశం, వెంకటస్వామి యాదవ్, ముదగంటి రాజు, నుల్గొండ సురేష్, మధు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అప్సా ఆధ్వర్యంలో చిన్నారుల లైబ్రరీ విజిట్

**సికింద్రాబాద్ అక్టోబర్ 29 (ప్రజామంటలు):** అప్సా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం విక్టోరియా రాణిగంజ్ బస్తీ లోని చైల్డ్ క్లబ్ పిల్లలకు ఎక్స్ పోజర్



ప్రోగ్రాం కింద లైబ్రరీ ని విజిట్ చేయించారు. ఈ సందర్భంగా చిక్కడపల్లి శ్రీవట్టికోట ఆళ్వార్ స్వామి మెమోరియల్ సిటీ సెంట్రల్ లైబ్రరీ సెక్రటరీ పద్మజ మాట్లాడుతూ.... గ్రంధాలయాల ప్రాముఖ్యత, పుస్తక పఠనంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గతించిన చరిత్రకు మౌన సాక్షులుగా నిలిచే పుస్తకాల పఠనం వలన తమకు తెలియని విషయాలను తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో అప్సా ప్రతినిధి శోభ, రాజేశ్వరీ, కో ఆర్డినేటర్ బస్వరాజ్, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య ఫ్రెషర్స్ ఫీస్టా హంగామా

**జగిత్యాల అక్టోబర్ 29 (ప్రజామంటలు):** స్థానిక పద్మనాయక కల్యాణ మండపంలో శ్రీచైతన్య జూనియర్ కళాశాల ఫ్రెషేర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఆట పాటలతో పిల్లలు హొరెత్తించారు. ఇట్టి కార్యక్రమంలో




మొదటి సంవత్సరం లో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ మునిపట్ల రాజేందర్ సన్మానించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ.... సెకండ్ ఇయర్ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని ఫస్ట్ ఇయర్ విద్యార్థులు మంచి మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంక్ లను సాదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నేరెళ్ల మల్లేశం గౌడ్ మరియు అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## నవంబర్ 7 న హైదరాబద్ లో మాదిగల అలయ్ బలయ్ విజయవంతం చేయండి

**జగిత్యాల అక్టోబర్ 29 (ప్రజామంటలు):** జిల్లా పరిషత్ క్యాంప్ కార్యాలయంలో నవంబర్ 7న ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్ వేదికగా జరిగే మాదిగల



"అలయ్- బలయ్" కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించిన జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు (మాదిగ జెఏసి) మెడపట్ల దుబ్బయ్య హదిగ జెఏసి నాయకులు గుడికందుల మహేష్ గాలిపెల్లి, రాజేందర్, మోతె రాజేష్, సిరిసిల్ల అనిల్, న్యాడల విజయ్, మెడపట్ల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నాను.

## క్యాథలిక్ గ్రేవ్ యార్డ్‌ను సందర్శించిన జీ.హెచ్.ఎమ్.సీ. అధికారులు

**సికింద్రాబాద్ అక్టోబర్ 29 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ బోయగూడ లోని క్యాథలిక్ సిమెట్రీ (గ్రేవ్ యార్డ్) ను మంత్రి తలసాని శ్రీనివాస్



యాదవ్ ఆదేశాల మేరకు శనివారం జీ.హెచ్.ఎమ్.సీ అధికారులు సందర్శించారు. క్యాథలిక్ సిమెట్రీ ప్రహారీ గోడ కూలిపోయిందని, చెత్త చెదారం కూడా భారీగా పేరుకపోయిందని, నిర్వాహకులు జయరాజ్ మంత్రి శ్రీనివాస్ యాదవ్ ను కలిసి విన్నవించారు. స్పందించిన మంత్రి గ్రేవ్ యార్డ్ ను సందర్శించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబందిత జీ.హెచ్.ఎమ్.సీ అధికారులను ఆదేశించారు. దీంతో ఈఈ సుదర్శన్, డీఈ ఆంజనేయులు జయరాజ్ తో కలిసి ఆ ప్రాంతానికి వెళ్ళి కూలిపోయిన గోడను, చెత్త కుప్పలను పరిశీలించారు. రెండు రోజులలో ప్రహరీగోడ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని, ఆదివారం ఉదయం వరకు చెత్త, చెదారాన్ని తొలగింపుకు చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారు.

## 10 తరగతి పరీక్ష ఫీజు గడువు నవంబర్ 15

హైదారాబాద్ అక్టోబర్ 29 (ప్రజామంటలు): వచ్చే 2023 మార్చ్ -ఏప్రిల్ నెలలలో జరిగే పదవ తరగతి వార్షిక పబ్లిక్ పరీక్ష ఫీజును ఎలాంటి అపరాధ రుసుము లేకుండా, నవంబర్ నెల 15 వ తేదీలోగా విద్యార్థులు పాఠశాలలో చెల్లించాలని పరీక్షల కమీషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 30వ తేదీ వరకు రూ.50 అపరాధ రుసుముతో, రూ. 200 ల అపరాధ రుసుముతో డిసెంబర్ 15వ తేదీలోగా చెల్లించవచ్చని తెలిపారు.

## ధ్వంసమైన "ముద్దు రామకృష్ణయ్య" విగ్రహాన్ని మళ్ళీ ప్రతిష్టించాలి

**జగిత్యాల అక్టోబర్ 29 (ప్రజామంటలు):** ప్రభుత్వ ఓల్డ్ హైస్కూల్ ఆవరణలోని ముద్దు రామకృష్ణయ్య నిలివెత్తు విగ్రహాన్ని మరియు వీరు కూర్చున్న గదిని కూల్చివేసిన దుస్సంఘటన పట్ల వీరి శిష్యులు ఎంతో ఆవేదన వ్యక్తం చేశారు. స్వర్గీయ ముద్దు రామకృష్ణయ్య పట్ల జరిగిన అవమానకర సంఘటనలను మేము జీర్ణించుకోలేక వారి జీవిత చరిత్ర, మరియు వారి కీర్తి ప్రతిష్టలు తెలుపుతూ హైస్కూల్ ప్రస్తుత పిడి, గత ప్రధానోపాధ్యాయులు ముద్దు రామకృష్ణయ్య విగ్రహమును హైస్కూల్ ఆవరణ నుండి తొలగించుమని మాతో చెప్పినందున ఈ విగ్రహ విధ్వంసానికి పైన తెలిపిన ఉద్యోగులు పరోక్ష కారకులని వీరు ఆరోపించారు. "ధ్వంసమైన ముద్దు రామకృష్ణయ్య విగ్రహాన్నిమళ్ళీ ప్రతిష్టించాలి" అనే నినాదంతో 1000 ప్రత్యేక కరపత్రములు ముద్రించి జగిత్యాల పట్టణంలోని గడియారం కూడలి నుండి నలువైపులా తిరిగి ప్రతీ దుకాణంలో మరియు ప్రజలకు అందించారు. ఈ విషయంపై ప్రభుత్వాధికారులపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ముద్దు రామకృష్ణయ్య శిష్య బృందం సూరజ్ శివ్శంకర్, కాలగిరి బాపురెడ్డి, ఎలిమిల్ల సత్తయ్య, బాల గంగాధర్, చంద్రమౌళి, ఆనందం, కైలాసం, ఈశ్వరయ్య, శ్రీధర్ రెడ్డి, గౌరిశంకర్, మారుతీ రావు, నీలకంఠం, లచ్చన్న, నందయ్య, సహదేవ్, రాజేశం, ఓంకారి, కిషన్ గౌడ్, విఠల్, వేలకొలది శిష్యులు పితాజీ శ్రీ ముద్దు రామకృష్ణయ్య మెమోరియల్, సేవా సదన్ సభ్యులు డిమాండ్ చేసారు.



## జాతీయ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర మీడియా కార్యదర్శిగా కొండా శ్రీనివాస్

**జనగామ అక్టోబర్ 29 (ప్రజామంటలు):** జాతీయ చేనేత ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ మీడియా కార్యదర్శి గా జనగామ జిల్లా కేంద్రానికి చెందిన కొండా శ్రీనివాస్ ను నియమించినట్లు జాతీయ చేనేత ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ తెలిపారు. శనివారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. జనగామ జిల్లా కేంద్రానికి చెందిన పద్మశాలి ముద్దుబిడ్డ,స్వాతంత్ర సమర యోధుల కుటుంబం నుంచి వచ్చిన సీనియర్ జర్నలిస్ట్ కొండా శ్రీనివాస్ రాష్ట్ర మీడియా కార్యదర్శి గా నియమిస్తూ ఇచ్చిన ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తుంది అని తెలిపారు. జాతీయ చేనేత ఐక్య వేదిక ద్వారా కార్మికుల పరిరక్షణ కోసం వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు జాతీయ చేనేత ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొండా శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలు శక్తి మేరకు నిర్వహిస్తానని తెలిపారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రవిశంకర్

**మల్యాల అక్టోబర్ 29 (ప్రజామంటలు):** మల్యాల మండలం మల్యాల, ముత్యంపేట, నూకపల్లి, రామన్నపేట, పోతారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఎమ్మెల్యే రవిశంకర్ ప్రారంభించారు. వరి ధాన్యం రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి మద్దతు ధర పొందాలి. చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేసేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రామ్మోహన్రావు, ఎంపీపీ విమల, సర్పంచులు తిరుపతిరెడ్డి,



కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధరను పొందాలి.కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులు ఇబ్బంది పడకుండా నిర్వాహకులు సౌకర్యాలు కల్పించాలి. ప్రభుత్వం వడ్లు ఏ గ్రేడ్ కు 2,060, బి గ్రేడ్ కు 20, 40 మద్దతు ధర చెల్లిస్తోంది. సుదర్శన్, గడ్డం జలజ మల్లారెడ్డి, హరీష్, సింగిల్ విండో చైర్మన్లు ఐలేని సాగర్ రావు, మధుసూదన్ రావు, నాయకులు వైస్ ఎంపీపీ రవి, పార్టీ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంతారాను చుట్టుముట్టిన వివాదం

కన్నడ హీరో దర్శకుడు రిషబ్ శెట్టి నటించి తెరకెక్కించిన సెన్సేషల్ మూవీ 'కాంతార'కు వివాదాలు తప్పడం లేదు. ఓ పాటను కాపీకొట్టారన్న విమర్శలు ఇప్పుడు చుట్టుముట్టాయి. సప్తమి గౌడ హీరోయిన్ గా నటించిన ఈ మూవీని 'కేజీఎఫ్' మేకర్స్ హోంబలే ఫిలింస్ అధినేత విజయ్ కిరగందూర్ నిర్మించారు. ఎలాంటి అంచనాలు లేకుండా కన్నడలో విడుదలైన ఈ మూవీ అక్కడ సంచలన విజయాన్ని సాధించడమే కాకుండా బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామిని సృష్టించింది. కన్నడ వెర్షన్ లో రికార్డు స్థాయి విజయాన్ని సాధించడమే కాకుండా వంద కోట్లకు పైగా వసూళ్లని రాబట్టి ఔరా అనిపించింది. తెలుగుతో పాటు తమిళ మలయాళ హిందీ భాషల్లోనూ విడుదల చేయగా, తెలుగులో సంచలనాలు సృష్టిస్తోంది. ఇటీవల విడుదలైన ఈ మూవీ 13 రోజులకు గానూ ప్రపంచ వ్యాప్తంగా రూ. 45 కోట్ల గ్రాస్ ని వసూలు చేసి విస్మయాన్ని కలిగిస్తోంది. కన్నడలో సంచలనాలు సృష్టించిన ఈ మూవీ తెలుగులోనూ అదే స్థాయి వసూళ్లని రాబడుతుండటం పలువురు ట్రేడ్ వర్గాలని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పరిచయం లేని హీరోకు తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతుండటంతో 'కాంతార' సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. హిందీలోనూ ఇదే స్థాయి వసూళ్లని రాబడుతూ అక్కడిట్రేడ్ పండితుల్ని విస్మయానికి గురిచేస్తున్న 'కాంతార' ప్రస్తుతం టాక్ ఆఫ్ ది ఇండియాగా మారింది. విమర్శకులతో పాటు సినీ స్టార్స్ క్రేజీ హీరోలు బాలీవుడ్ దర్శకులు హీరోయిన్ లు కూడా ఈ మూవీపై ప్రశంసల వర్షం కురిపిస్తోంది. ఈ నేపథ్యంలో 'కాంతార' చుట్టూ కాపీ వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. భూతకోల ఆధారంగా తెరకెక్కిన ఈమూవీలోని క్లైమాక్స్ సన్నివేశాల్లో 'వరాహ రూపం దైవ వరిష్టం..' అంటూ సాగే పాట ఇప్పుడు వివాదంగా మారింది. ఈ సినిమాకు అత్యంత కీలకంగా నిలిచిన ఈ పాట చుట్టూ వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ పాట కాపీ అంటూ మలయాళంకు చెందిన 'తైక్కుడం బ్రిడ్జ్' మ్యూజిక్ బ్యాండ్ వారు సంచలన ఆరోపణలు చేశారు. తాము విడుదల చేసిన 'నవరసం' ని కాపీ చేశారంటూ ఆరోపణలు చేశారు. అంతే కాకుండా ఆ పాటని సినిమా నుంచి తొలగించాల్సిందే అంటూ 'తైక్కుడం బ్రిడ్జ్' మ్యూజిక్ బ్యాండ్ వారు కోర్టుని ఆశ్రయించారు. దీంతో కేరళలోని థియేటర్లతో పాటు ఇతర స్ట్రీమింగ్ ఎ÷-లాట్ ఫామ్ లలో 'వరాహ రూపం' పాటను ప్లే చేయకూడదని వెంటనే తొలలగించాలని కేరళ కోజికోడ్ సెషన్స్ కోర్టు 'కాంతార' నిర్మాతలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో చిత్ర



నిర్మాత దర్శకుడు మ్యూజిక్ డైరెక్టర్ తో పాటు ఓటీటీ స్పాట్గి÷ వంటి సంస్థలకు నోటీసులు జారీ చేసి 'కాంతార' టీమ్ కు షాకిచ్చింది. ఈ నేపథ్యంలో సినిమాకు అత్యంత కీలకంగా నిలిచిన ఈ పాటని 'కాంతార' టీమ్ తొలిగిస్తే సినిమాకు ఆయువు పట్టుని కోల్పోయినట్టేనని అదే జరిగితే 'కాంతార' థియేటర్లలో రన్ కష్టమేననే కామెంట్ లు వినిపిస్తున్నాయి.



## మరో రెండు సినిమాలకు రజనీ ఓకే

తమిళస్టార్ రజనీకాంత్ రెండు క్రేజీ ప్రాజక్టలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. లైకా ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందనున్న సినిమాల్లో ఆయన హీరోగా నటించనున్నారు. ఈ వివరాలను ప్రకటిస్తూ రజనీకాంత్‌తో కలిసి దిగిన ఫొటో షేర్ చేసి ఆనందం వ్యక్తం చేశారు నిర్మాత సుభాస్కరన్, ప్రేమ్‌శివస్వామి. ఆ రెండు సినిమాలను నవంబరు 5న చెన్నైలో పూజా కార్యక్రమాలతో ప్రారంభిస్తామని తెలిపారు. ఈ రెండు చిత్రాలకు దర్శకుడు, నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో ప్రకటించనున్నారు. గతంలో రజనీకాంత్ హీరోగా నటించిన '2.ఓ' సినిమాను లైకా సంస్థ నిర్మించిన సంగతి తెలిసిందే. ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చి విజయం సాధించిన మణిరత్నం చిత్రం 'పొన్నియిన్ సెల్వన్' కూడా ఈ సంస్థ నుంచి వచ్చిందే! తలైవా ప్రస్తుతం 'జైలర్' అనే సినిమాతో బిజీగా ఉన్నారు. ఈ చిత్రానికి నెల్సన్ దర్శకత్వం వహిస్తున్నారు.

### నాకు తెలియకుండానే

## నా పెళ్లి నిర్ణయిస్తారా

### హీరోయిన్ వర్ష బొల్లమ్మ ఘాటు స్పందన

స్వాతిముత్యం సినిమాతో పాటు పలు సినిమాల్లో నటించి అందంతో పాటు అభినయం తో ఆకట్టుకున్న ముద్దుగుమ్మ వర్ష బొల్లమ్మ. పక్కింటి అమ్మాయి ఫీల్ కలిగిస్తున్న వర్ష తాజాగా స్వాతిముత్యం సినిమా తో తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువ అయ్యింది. బెల్లంకొండ సాయి గణెశిష్ కి సరి జోడీ అన్నట్లుగా నిలిచింది. ఒక వైపు స్వాతిముత్యం సినిమా ప్రమోషన్ లో భాగంగా వర్ష బిజీ బిజీగా ఉండగా మరో వైపు ఆమె పెళ్లి గురించి



మీడియాలో పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. ఒక ప్రముఖ నిర్మాత తనయుడితో వర్ష వివాహం జరగబోతుంది అంటూ ప్రచారం మొదలు అయ్యింది. ఆ నిర్మాత ఎవరు అనేది మాత్రం ఏ ఒక్కరు కూడా క్లారిటీ ఇవ్వలేదు. నిర్మాత కొడుకు మరియు వర్ష ఈ మధ్య ప్రేమలో పడ్డారని.. వారి ప్రేమకు ఇరు కుటుంబ సభ్యుల నుండి గ్రీన్ సిగ్నల్ వచ్చిందని ప్రముఖంగా కథనాలు రావడంతో తాజాగా వర్ష సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ తనపై ఫేక్ వార్తలు రాసిన వారికి కౌంటర్ ఇచ్చింది. నా కోసం నాకు తెలియకుండా పెళ్లి చూపులు చూసి ఒక అబ్బాయిని ఎంపిక చేసిన అన్ని వెబ్ సైట్స్ వారికి కృతజ్ఞతలు. ఆ అబ్బాయి ఎవరో అనే విషయం నాకు చెప్తే నేను మా ఇంట్లో వారికి చెప్తాను. ప్రస్తుతానికి అయితే నా పెళ్లి చూపులు చూడాలి అంటే ఆహాలో స్ట్రీమింగ్ అవుతున్న స్వాతిముత్యం సినిమాను చూడండి అంటూ తప్పుడు కథనాలకు భలే రెస్పాన్స్ ఇచ్చింది. వర్ష సమయస్ఫూర్తికి నిజంగా అభినందనలు.

## ఆదిపురుష్ రన్‌టైమ్ మరీ ఎక్కువా !

ప్రభాస్ అభిమానులతో పాటు సినీ సెలబ్రెటీలు కూడా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న చిత్రం 'ఆదిపురుష్'. 'సాహో', 'రాధేశ్యామ్' వంటి బ్యాక్ టు బ్యాక్ ఎ÷-లాపుల తర్వాత ప్రభాస్ 'ఆదిపురుష్'తో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఇప్పటికే చిత్రం నుండి రిలీజైన పోస్టర్‌లు, టీజర్ సినిమాపై విపరీతమైన అంచనాలు క్రియేట్ చేశాయి. టీజర్‌కు మొదట మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ.. ఆ తర్వాత 3డీలో రిలీజ్ చేయడంతో ప్రేక్షకుల నుండి పాజిటీవ్ రెస్పాన్స్ వచ్చింది. ఓం రౌత్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులలో బిజీగా ఉంది. మైథలాజికల్ కాన్సెప్ట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న రిలీజ్ కానుంది. ఇదిలా ఉంటే తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది.ఈ సినిమా రన్‌టైం మరీ ఎక్కువగా ఉన్నట్లు టాక్ వినిపిస్తుంది. ఆదిపురుష్ రన్ టైం దాదాపు 3 గంటల 16 నిమిషాలు ఉండనుందట. అయితే ఇంత లెంగ్త్ రన్ టైం ఉంటే ఆదిపురుష్ చిత్రాన్ని ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారా అనే ప్రశ్న అందరిలోనూ మెదులుతుంది. కాగా ఆదిపురుష్ రన్ టైం నిజంగానే అంత ఎక్కువగా ఉందా అనేది తెలియాల్సి ఉంది. ఈ చిత్రాన్ని ఓం రౌత్ రామాయణం నేపథ్యంలో తెరకెక్కించాడు. ప్రభాస్ రాముడి పాత్రలో నటించగా.. కృతి సనన్ సీతాదేవి పాత్రలో కనిపించనుంది. బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ రావణాసురుడుగా కనిపించనున్నాడు. ఈ చిత్రాన్ని టీ-సిరీస్, రెట్రో్గ÷ల్స్ సంస్థలు అత్యంత భారీ బ్జడెట్‌తో దాదాపు రూ.500 కోట్లతో నిర్మించాయి.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com